వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 29 జనవరి 2024

# గ్రామాల్లో పడకేసిన పారిశుధ్యం

## విష జ్వరాల ముప్పుతో ప్రజల ఆందోళన



**సిద్ధవటం,జనవరి 28,ప్రభాతవార్త:**

మండలంలోని బొగ్గుడివారి పల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని పాలకొండ రాయన పల్లి,ఆకురోపల్లి వడ్డీ వారిపల్లి కడప- రాజంపేట ప్రధాన రహదారి పరిసర ప్రాంతాల్లో అపరిశుభ్రత అలుముకుంది తీని ప్రభావం వల్ల విష జ్వరాలు వచ్చే ప్రమాదం ఉందని ఆ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు నెలలకొద్ది డంపింగ్ యార్డ్ మాదిరిగా అపరిశుభ్రత నెలకొనడంతో దోమల బెడద ఎక్కువ ఉందని దీంతో విష జ్వరాలు ప్రబలే ప్రమాదం ఉందని సంబంధిత అధికారులు వెంటనే స్పందించి అపరిశుభ్రతను తొలగించి ఆ గ్రామాలలో పరిశుభ్రతను తొలగించి ఆ గ్రామాలలో పరిశుభ్రతను నెలకొల్పి ప్రజల ఆరోగ్యాలను కాపాడాల్సిన బాధ్యాత ప్రభుత్వం అధికారుల పై ఎంతైనా ఉందని ఆ గ్రామ ప్రజలు పేర్కొంటున్నారు

# సంక్షేమ పాలన వైకాపా ప్రభుత్వంతోనే సాధ్యం

**- ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి**

**పులివెందుల, జనవరి 28, ప్రభాతవార్త**



సంక్షేమ పాలన వైకాపా ప్రభుత్వంతోనే సాధ్యమని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. పులివెం దుల పట్టణంలోని ఆయన స్వగృహంలో ఆదివారం ఉదయం ఎంపీ ప్రజా దర్బార్ నిర్వహించారు. నియోజకవర్గ వ్యాప్తంగా వందల సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. తెల్లవారు జామున 4.00 గంటల నుండే ప్రజలు సమస్య లపై ఎంపీకి అర్జీలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఒక్కరి దగ్గరికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషిచేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గతంలో కానీ, ఏ ప్రభుత్వం కానీ అమలు చేయలేదన్నారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ సంక్షేమ పాలన అందించేందుకు వైఎస్ఆర్‌సీపీ అభ్యర్థులకే ఓట్లు వేసి గెలిపించాలని ఆయన కోరారు.

## అర్ధాంతరంగా ఆగిన

# నాగుల చెరువు అభివృద్ధి పనులు



**పూర్తి అయ్యేది ఎన్నడో?**

**బిల్లులు రాక వెనకడుగు వేస్తున్న కాం ట్రాక్టర్ ?**

**నాగుల చెరువు సుందరీకరణపై నాయకుల నిర్లక్ష్యం**



**బద్వేలు, జనవరి 28 ప్రభాతవార్త**

పట్టణానికి నాగుల చెరువు సుందరీకరణకు కేంద్ర ప్రభుత్వ నిధుల కింద పనులు ప్రారంభించినప్పటికీ అర్ధాంతరంగా ఆగిపోయాయి. మొదటి విడతగా కోటి 50 లక్షలతో కిలోమీటరు మేర పనులకు టెండర్లు పూర్తి అయినప్పటికీ ప్రారంభించిన కాంట్రాక్టర్ 30 శాతం పని కూడా కాకముందే పనులను నిలిపేశారు. ఇప్పటికీ దాదాపు నెల రోజులుగా పనిచేయకపోవడంపై అనేక అనుమానాలు రేకెత్తుతున్నాయి. ఇదిలా ఉంటే నాగుల చెరువు సుందరీకరణకు నాయకుల నిర్లక్ష్యం ఎక్కువగా ఉందని ప్రజలు మండిపడుతున్నారు. ఎప్పుడో నాగుల చెరువు సుందరీకరణ చేయాలనుకున్నప్పటికీ నాయకుల అలసత్వం వలన ఇప్పటికీ కూడా పనులు కాకపోవడం,ఈ మధ్య కాలంలో అమృత పథకం కింద మేజర్ చెరువుకు నిధులు విడుదల చేసిన నేపథ్యంలో పనులు వేగంగా జరిగినప్పటికీ బిల్లులు రాక ఆగిపోయాయని సమాచారం. కేవలంఈ పథకం కింద 3 కోట్లు మాత్రమే మంజూరైనప్పటికీ సుందరీకరణకు దాదాపు 7 కోట్లకు పైగా ఖర్చు అయ్యే అవకాశం ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. దీనిని బట్టి కేంద్ర ప్రభుత్వం కింద నిధులు వచ్చినప్పటికీ మిగిలిన నాలుగు కోట్లు రాష్ట్ర నిదులు గాని, మిగిలిన ఎంపి, ఎమ్మెల్యే నిధుల ద్వారా గాని పనులు అయ్యే అవకాశం ఉన్నప్పటికీ ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్యంగా ఉండడం వలన ఇప్పట్లో పనులు పూర్తయ్యే అవకాశం కనిపించడం లేదు. ఒకపక్క నుంచి పనులు ప్రారంభించినప్పటికీ స్థానిక ప్రజాప్రతినిధులు చొరవ చూపితే కొద్ది నెలలకైనా నాగుల చెరువు సుందరీకరణగా మారుతుంది. అలా చేయకపోతే నాగుల చెరువు సుందరీకరణ పూర్తయ్యే అవకాశం ఉండదు. కానీ 3కోట్లు నిధులతో కొద్ది భాగం పూర్తి చేస్తే దాని ప్రభావం అయితేనేమి, మిగిలిన పనులు చేయకపోతే, చేసిన పనులు వృధా అవడమేకాకుండా ఎలాంటి ఫలితం లేకుండా పోతుందని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికే నాగుల చెరువు పట్టణ నడిబొడ్డున వ్యర్థ పదార్థాలతో దుర్వాసన వెదజల్లుతోంది. చెరువుల సుందరీకరణ చేస్తామని నాయకులు మాటలు చెబుతున్నారు తప్ప చేతలలో చేయలేకపోతున్నారని, అటు ప్రతిపక్షాలు, ఇటు ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అన్ని అవకాశాలు ఉన్నా నాగుల చెరవును సుందరీకరణ చేయడంలో ప్రజాప్రతినిధులు పూర్తిగా విఫలమవుతున్నారని ప్రజలు మండిపడుతున్నారు. ఎన్నికల సమయంలో మాటలు ఇస్తారే గాని తర్వాత మరిచి పోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా నాగుల చెరువు సుందరీకరణపై నిధులు కేటాయిస్తే ఎన్నికలతో సంబంధం లేదకుండా వేగంగా పనులు అయ్యే అవకాశం ఉంటుందని ప్రజలు అంటున్నారు.

## కోట్ల టన్నుల

# ముగ్గురాయి విక్రయాలకు సన్నాహాలు ?

**వేల కోట్ల ఆదాయానికి ముందు చూపు...**

**అప్పట్లో బంపర్ ఆఫర్లు...ఇప్పట్లో భారీ టన్నుల ముగ్గురాయి విక్రయాలు**



**రాజంపేట,జనవరి 27,ప్రభాతవార్త**



ఒరుగంటి నవీన్
పారిశ్రామికవేత్త

ఎంతోకాలంగా విక్రయాలకు నోచుకుని గుట్టలు,గుట్టలుగా నిలువ. ఉన్న లక్షలాది టన్నుల సి.అండ్.డి ముగ్గురాయిని విక్రయించేందుకు ప్రభుత్వం ముహుర్తం ఖరారు చేసి సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇదే జరిగితే ఏటా ముగ్గురాయి గనుల నుంచి వెలికి తీసే సి అండ్ డి 25 లక్షల టన్నులు ముగ్గ రాయి విక్రయానికి అడ్డు తొలిగి ఏటా కోట్లాది రూపాయల ఆదాయాన్ని మంగంపేట ముగ్గురాయి గనులనుంచి ప్రభుత్వానికి చేకూర్నుంది. ప్రస్తుతం 75 లక్షల టన్నులు సి అండ్ డి ముగ్గురాయి నిల్వ ఉంది. దీనిని విక్రయించేందుకు ప్రభుత్వం ఐదేళ్లపాటు దక్కే ఈ డెండర్‌తో సుమారు రెండు కోట్ల టన్నుల ముగ్గ రాయిని విక్రయించను నుంది. ఇదే జరిగితే ప్రభుత్వానికి సుమారు నాలుగువేల కోట్ల ఆదాయం వచ్చే అవకాశాలున్నాయి.ప్రభుత్వం దీన్ని దృష్టిలో పెట్టుకొని నిల్వ ఉన్న సి అండ్ డి ముగ్గ రాయిని అన్ని రకాల టాక్సలతో కలిపి 2000 పైగా టన్ను ధరను నిర్ణయించి విక్రయించనుంది ఈ విషయమై స్థానిక పారిశ్రామికవేత్త ఒరుగంటి నవీన్ ప్రభుత్వవార్తతో మాట్లాడారు.

ప్రభుత్వం ముగ్గురాయిని విక్రయించేందుకు బయ్యర్లకు బంపర్ ఆఫర్లు పెట్టి వంద టన్నులకు మూడు టన్నులు ఉచితం గా వెయ్యి టన్నులకు పైబడి కొనుగోలు చేస్తే వంద టన్నులకు ఐదుటన్నులు చొప్పున ఉచి తంగా అందజేసి బయ్యర్లకు భారీ లాభాలు అందజేసి సంస్థకు లక్షల కోట్లలో నష్టాలను కూడగట్టి పెట్టిందని అన్నారు. ప్రస్తుతం ప్రభు త్వం తీసుకున్న ముగ్గురాయి విక్రయాలపై ప్రభుత్వానికి మంచి లభాలు వస్తా యన్నారు. అప్పటి ప్రభుత్వం డేంజర్ జోన్ ప్రజలను పలు రకాలుగా ఇబ్బందులు పెట్ట డమే కాకుండా ఎకరం 10 నుంచి 11 లక్షలు ధర ఉన్న వ్యవసాయ భూములను కేవలం 20 వేలకే తీసుకొని ప్రజలను తీవ్ర నష్టా లకు గురి చేసిందన్నారు. అయినప్పటికీ అప్పట్లో డేంజర్ జోన్‌లో ఉన్న గ్రామాలను తరలించే విషయంలో కూడా అప్పటి ప్రభుత్వాలు ఎంతో నీరుగారిపోయి అన్నారు. అలాంటి పరిస్థితులు ఉన్న మంగం పేటను ముందు చూపుగా ప్రస్తుత ప్రభుత్వం డేంజర్ జోన్ పరిధిలో ఉన్న మూడు గ్రామాలకు సుమారు 350 కోట్లు వెచ్చించి సురక్షిత ప్రాంతాలకు తర లించడం కూడా చేసిందన్నారు. పునరావాస గ్రామాల్లో అన్ని మౌలిక వసతులు కల్పించేం దుకు అభివృద్ధి పనుల కోసం సుమారు రూ. 200 కోట్లు వెచ్చించడం కూడా జరిగిందన్నారు. ఇలాంటి వన్నీ ముందు చూపుతో ప్రభుత్వం చేసింది. గత ప్రభుత్వంలో కనీసం సి అండ్ డి ముగ్గు రాయిని టన్ను ధర రూ.250 రూపా యలకు కూడా విక్రయించలేక పోయింది అన్నారు. ఆ ధరకు కూడా అప్పట్లో ముగ్గురాయిని కొనుగోలు చేసేవారు లేరన్నారు. అప్పట్లో అనేక కంపెనీలకు ముగు రాయిని అప్పుగా ఇచ్చి దానిని వసూలు చేయడంలో విఫలమై సుమారు 100 కోట్లకు పైగా సంస్థకు నష్టం వాటిల్లిందన్నారు. ఇలాంటి వాటిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ముందు చూపుతో నిల్వ ఉన్న లక్షలాది టన్నుల ముగ్గురాయితో పాటు మరో ఐదేళ్లలో తీయబోయే ముగ్గ రాయిని కూడా అంచనా వేసి ప్రభుత్వ ఆదా యం కోసం సన్నాహాలు చేస్తుందన్నారు. ఇలాంటి ప్రభుత్వాలు పట్ల అందరూ హర్షించాలన్నారు. గత ప్రభుత్వంతోనే మిల్లులు ముగ్గురాయి అందక మూత పడ్డా యి అన్నారు. ఈ ప్రభుత్వంలో మిల్లుల యజమానులు ముగ్గురాయిని కొనుగోలు చేస్తే సంస్థ విక్రయిస్తుందన్నారు. మంచి ఆదాయాలు గడిస్తే ప్రభుత్వం అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు ముందుంటుందని ఆయన తెలిపారు. ప్రభుత్వం తీసుకున్న ఈ ముగ్గు రాయి విక్రయాల టెండర్ పట్ల అందరూ ఆనందించాలని ఇలాంటి ప్రభుత్వాల కోసమే ప్రతి ఒక్కరూ ఆలోచించాలని కూడా ఆయన తెలియజేశారు.

## అట్టహాసంగా ప్రారంభమైన

# 67వ జాతీయస్థాయి కబడ్డీ పోటీలు

**పోటీలను ప్రారంభించిన ఆకేపాటి, మేడా.....27 రాష్ట్రాల జట్లు రాక**





**రాజంపేట అర్బన్, జనవరి 28 ప్రభాతవార్త**

రాజంపేట పట్టణంలో జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 67వ జాతీయస్థాయి అండర్-14 బాలికల కబడ్డీ పోటీలు ఆదివారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. స్థానిక ఇన్‌ఫాంట్ జీసస్ హైస్కూల్లో జాతీయస్థాయి పోటీలను ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. మన్నూరు హైస్కూల్ బాలికలు త్రివర్ణ పతాకాలతో ముందువరుసలో స్వాగతం పలికారు. అనంతరం ఆయా రాష్ట్రాల బాలికలు తమ రాష్ట్ర పతాకాలను చేతబట్టి పెరేడ్‌లో పాల్గొన్నారు. జాతీయస్థాయి క్రీడా పోటీలను మువ్వెన్నల జెండా ఎగురవేసిన అమర్‌నాథ్‌రెడ్డి, ఎస్‌జిఎఫ్ పతాకాన్ని ఆర్‌డిఒ రామక్రిష్ణారెడ్డి, జిల్లా పతాకాన్ని మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మేడా, అమర్‌నాథ్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలోని 27 రాష్ట్రాల నుంచి వచ్చిన క్రీడాకారుణిలు క్రీడా స్ఫూర్తితో మెలగాలన్నారు. ప్రతిభ చాటి ఉజ్వల భవిష్యత్తు సాధించాలని కోరారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి క్రీడలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తూ ప్రతిభ చాటుతున్న క్రీడాకారులకు మంచి అవకాశాలను కల్పిస్తున్నారన్నారు. మేడా మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ రాజంపేట చిన్న పట్టణమైనా జాతీయస్థాయిలో వాలీబాల్ పోటీలను నిర్వహించిన అనుభవం ఉందన్నారు.జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీరాం పురుషోత్తం, రాజంపేట ఆర్‌డిఒ జి.రామక్రిష్ణారెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి, ఆర్‌ఐఒపి భాను మూర్తిరాజు, ఎస్‌జిఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరి వసంత, రాజంపేట ఎంఇఒ రఘు రామరాజు, ఇన్‌ఫాంట్ జీసస్ హైస్కూల్ హెచ్‌ఎం జయమేరి, జిల్లావాలీబాల్ అసోసియేషన్ సెక్రటరి ఎస్.షామీర్‌బాషా, జాతీయ రెఫరి శర్మ పాల్గొన్నారు.

### తెలంగాణ, తమిళనాడు జట్ల విజయం

జాతీయస్థాయి కబడ్డీ పోటీల్లో మొదటి రోజు ఉత్కంఠ భరితంగా మ్యాచ్‌లు జరిగాయి. ఆంధ్రా, పంజాబ్ మధ్య హోరాహోరీగా మ్యాచ్ జరిగింది. 60-53 స్కోరుతో పంజాబ్ విజయం సాధించింది. తెలంగాణ - జమ్మూ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ ఏకపక్షంగా సాగింది. తెలంగాణ 50 పాయింట్ల తేడాతో ఘన విజయం సాధించింది. వెస్ట్‌బెంగాల్ - సిఐఎస్‌సిఇ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో వెస్ట్‌బెంగాల్ విజయం సాధించింది. 47-19 స్కోరుతో తమిళనాడు విజయ దుందుబి మోగించింది. మ్యాచ్‌లో గోవా - కెవిఎస్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో కెవిఎస్ జట్టు విజయాన్ని కైవసం చేసుకుంది.

# ప్రజా చైతన్యంతోనే కార్పొరేట్ వ్యవస్థలను నివారిద్దాం

**నిబంధనలతో కూడిన అనుమతులు ఇచ్చేలా మున్సిపల్ తీర్మాణం**

**కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి**

**ప్రొద్దుటూరు, జనవరి 28, ప్రభాతవార్త**



ప్రొద్దుటూరు పట్టణంలో కార్పొరేట్ వ్యవస్థల రాకతో సుమారు 600మంది చిన్న వస్త్ర వ్యాపారులు ఇబ్బందులు ఎదుర్కుంటున్న నేపధ్యంలో కార్పొరేట్ వ్యవస్థలు రాకుండా ఉండాలంటే వాటి వల్ల ప్రజలకు జరిగే మోసాలను, నష్టాలను వివరించే ప్రజలను చైతన్యవంతం చేయడమే కాకుండా నిబంధనలతో కూడిన అనుమతులు ఇచ్చేలా మున్సిపల్ తీర్మాణం చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకువెల్లేలా కృషి చేస్తామని కడప ఎంపీ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డిలు హామీ ఇచ్చారు. అదివారం స్థానిక శ్రీ వివేకానంద క్లాత్ మార్కెట్ ఆవరణలో ప్రొద్దుటూరు వస్త్ర వ్యాపారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అవినాష్‌రెడ్డి మాట్లాడుతూ కార్పొరేట్ వ్యవస్థల వల్ల స్థానిక వస్త్ర వ్యాపారులు వ్యాపారాలు జరగక పడుతున్న ఇబ్బందులు వస్త్ర వ్యాపార సంఘం సభ్యుల ద్వారా తెలుసుకున్నామన్నారు. భవిష్యత్తులో కార్పొరేట్ వ్యవస్థలు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు తీసుకుంటూ వాటి వల్ల ప్రజలకు జరిగే మోసాలను, నష్టాలను వివరిస్తూ ప్రజలను చైతన్య వంతం చేసే దిశగా కార్యాచరణ చేయాలన్నారు. ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డికి మున్సిపల్ పాలక మండలి సభ్యులకు నిబంధనలుతో కూడిన అనుమతులు ఇచ్చేలా మున్సిపల్ తీర్మాణం చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రొద్దుటూరును కేంద్రంగా అన్ని పట్టణాలలో నిబంధనలతో కూడిన అనుమతులు ఇచ్చేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి దృష్టికి తెచ్చి ప్రభుత్వం ద్వారా జీఓ తెచ్చేలా కృషి చేస్తామన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒక పక్క కార్పొరేట్ వ్యవస్థలు, మరొపక్క స్థానిక వస్త్ర వ్యాపారుల మధ్య ప్రజలు భాగస్వామ్యం ఉన్న సున్నితమైన సమస్య అని పేర్కొన్నారు. వస్తున్న వ్యాపారుల కోసం కార్పొరేట్ వ్యవస్థల వల్ల జరిగే మోసాలను, నష్టాలను తెలియజేస్తూ పట్టణంలో 10వేల మందితో ఒక భారీ ర్యాలీ నిర్వహిస్తే అందులో తాను కూడ పాల్గొని స్థానిక వస్త్ర వ్యాపారులకు అండగా నిలుస్తానన్నారు. స్థానిక వస్త్ర వ్యాపారులకు జరిగే ఇబ్బందులను ఎంపి, ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. కార్పొరేట్ సంస్థల రాకతో స్థానిక వస్త్ర వ్యాపారులకు వ్యాపారాలు జరగక కుదేలైన పరిస్థితిని వివరించారు. నాలుగు లక్షలకు పైగా జనాభా ఉన్న పట్టణాలలో కార్పొరేట్ వ్యవస్థలకు అనుమతులు ఇచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం నుంచి స్పష్టమైన విధివిధానాలతో కూడిన జీవో వచ్చేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు, స్థానిక వస్త్ర వ్యాపారుల సంఘం గౌరవాధ్యక్షులు పల్లా శేశయ్య, అక్రమ్ మహమ్మద్‌గౌస్, వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, కౌన్సిలర్ వరికూటి ఓబుల్‌రెడ్డి, స్థానిక బాలాజిక్లాత్ మార్కెట్, వ వస్త్ర వ్యాపారులు, పనిచేసే కార్మికులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

**మండిపల్లి నాగిరెడ్డి మోమోరియల్ ట్రస్ట్ ద్వారా**

## రామాంజనేయయులు కుటుంబానికి రూ.లక్షా 25వేలు ఆర్థిక సాయం



**గాలివీడు జనవరి 28. ప్రభాతవార్త**

శనివారం రోజు పీలేరులో జరిగిన రా కదలిరా చంద్ర బాబు మీటింగ్ కు వెళ్లి తిరిగి వస్తుండగా మహల్ క్రాస్ వద్ద ప్రమాధవశాత్తు బైక్ యాక్సిడెంట్ జరిగి మృతి చెందిన గాలివీడు మండలం, గోరాన్ చెరువు గ్రామం బీసీ కాలనీకి చెందిన రామాంజనేయులు కుటుంబాన్ని ఆదివారం పరామర్శించి తక్షణ దహన సంస్కారాలకు రూ. 25 వేలరూపాయలు, ఆర్థిక సహాయం కింద లక్ష రూపాయలు తన సొంత నిధులతో మండిపల్లి నాగిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా రాయచోటి టిడిపి నియోజకవర్గ నాయకుడు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వారి కుటుంబ సభ్యుల చేతికి అందజేశారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియ జేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదంలో యువకుడిని టిడిపి కుటుంబ సభ్యున్ని కోల్పోవడం చాలా బాధగా ఉందని రాబోయే కాలంలో వారి కుటుంబానికి ఎలాంటి సమస్య వచ్చిన అండగా ఉంటామని ఈ విషయాన్ని తెలుగు దేశంపార్టీ హై కమాండ్ దృష్టికి తీసుకువెళ్లి పార్టీ తరపు నుంచి కూడా సహాయం అందేలా చేస్తానని ఈసందర్భంగా హామీ ఇచ్చారు.

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

**సదస్సులో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి**



**గాలివీడు, జనవరి 28(ప్రభాతవార్త):**

మహిళా సంక్షేమం, సాధికారతే జగనన్న ప్రబుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఆదివారం గాలివీడులో జరిగిన వైఎస్ఆర్ ఆసరా నాల్గవ విడత సదస్సులో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మమిళల మోములో చిరునవ్వులు చూడాలన్నదే సీఎం జగన్ ద్యేయమన్నారు. తన పాదయాత్రలోనూ, ఎన్నికల మ్యానిఫెస్టోలో ఎన్నికల నాటికి ఉన్న డ్వాక్రా రుణాలను నాలుగు విడతలలో మాఫీ చేస్తామని చెప్పి నేటితో ఆ హామీని సంపూర్ణంగా అమలు చేసి సీఎం జగన్ మాట నిలబెట్టుకున్నారన్నారు. వైఎస్ఆర్ ఆసరా ద్వారా రాయచోటి నియోజకవర్గంలోనే నూరు కోట్ల రూపాయ లకు పైగా లబ్ది చేకూరిందన్నారు. డ్వాక్రా సంఘాలను జగన్ ప్రభుత్వం బలోపేతం చేస్తోందన్నారు. పేదలకు భూపట్టాలను ఇవ్వడం జరుగుతోందన్నారు. అసైన్‌మెంట్ కమిటీ పట్టాల పంపిణీ, చుక్కల భూముల సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే జిల్లా కేంద్రంగా రాయచోటిని తీసేసి మదనపల్లెను చేస్తామని చంద్రబాబు చెబుతున్నారని, రాయచోటి జిల్లా కేంద్రాన్ని తరలించడం చంద్రబాబు వల్లే కాదు ఎవరి వల్లా కాదన్నారు. ప్రాణాలైనా అడ్డు పెట్టి రాయచోటి జిల్లా కేంద్రాన్ని నిలబెట్టి తీరుతామన్నారు. దివంగత ముఖ్య మంత్రి వైఎస్ఆర్ హయాంలో ఆరోగ్యశ్రీ, ఫీజురీయింబర్స్‌మెంట్, ఉచిత విద్యుత్, 108, 104 పథకాలు ప్రవేశపెట్టారన్నారు. జగన్ పాలనలో సచివాలయం, వలం టీర్ వ్యవస్థలు, అమ్మ ఒడి, డ్వాక్రా రుణమాఫీ, చేయూత, రైతు భరోసా తదితర పథకాలను పెట్టి నేరుగా ప్రజల ఖాతాలలో జమ చేస్తున్నారన్నారు. నెల్లూరు నుంచి శ్రీకాకుళం వరకు పది పోర్టుల అభివృద్ధి, వైజాగ్‌ను పారిశ్రామికంగా సీఎం జగన అభివృద్ధి చేయడం జరుగుతోందన్నారు. చంద్రబాబు హయాంలో చెప్పుకోవడానికి శాశ్వత అభివృద్ధి పథకం ఒక్కటైనా ఉందా అని ప్రశ్నించారు. వైఎస్ఆర్ ఆసరా నాల్గవ విడతలో గాలివీడు మండలంలోని 674 సంఘాలకు రూ.4.03 కోట్లు విలువ చేసే మెగా చెక్‌ను ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు వేదమూర్తిరెడ్డి, మండల కన్వీనర్ యదుభూషణ్‌రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్లు విశ్వనాధరెడ్డి, వండాడి వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ మాజీ వైస్‌ఛైర్మన్ ఆవుల నాగభూషణ్‌రెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీనివాసులు, మాజీ వైస్ ఎంపీపీ రమేష్‌రెడ్డి, గుమ్మా అమరనాధరెడ్డి, సర్పంచులు లక్ష్మీదేవమ్మ, దీప్తి, మండల జేసీఎస్ కన్వీనర్ నల్లాబత్తుని వెంకట రెడ్డి, వైసీపీ నాయకులు భానుమూర్తిరెడ్డి, బండి పరశురాం, సచివాలయ కన్వీనర్ నిజాముద్దీన్, వెంకటశివారెడ్డి, వెంకటాద్రి, సమీర్ పాల్గొన్నారు.

# అన్నమయ్య జిల్లా కలెక్టర్‌గా అభిషిక్ కిషోర్

**రాయచోటి, జనవరి 28, ప్రభాత వార్త :**



అన్నమయ్య జిల్లా కలెక్టర్‌గా అభిషిక్ కిషోర్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. తమిళనాడు రాష్ట్రానికి చెందిన 2015 ఐఎఎస్ బ్యాచ్‌కు చెందిన కిషోర్ ప్రభుత్వ ఫైనాన్స్ శాఖలో జాయింట్ సెక్రటరీగా పని చేసిన అభిషిక్ కిషోర్ బదిలీపై అన్నమయ్య జిల్లా నూతన కలెక్టర్‌గా నియమించారు.

-: లోపలి పేజీల్లో :-

డ్రెయినేజీ కాలువకు శాశ్వత పరిష్కారం లేదా? 2లో

# అమృతనగర్ స్థలాలకు మౌలిక వసతులు కల్పించాలి

ప్రొద్దుటూరు క్రైం, జనవరి 28, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు తహసీల్దారు కార్యాలయం వద్ద ఆదివారం అమృత నగర్ స్థలాలకు మౌలిక వసతులు, స్థలాలు అమ్ముతున్న వారిపై చర్యలు తీసుకోవాలని సీపీ ఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వ హించారు. 4వ రోజుకు చేరుకున్న ఈ దీక్షలను ఉద్దేశించి సీపీఎం కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడుతూ 2008 లో రాజ శేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు స్థలాలు ఇచ్చారు. మరియు 2018లో 600 మంది పేదలకు స్థలాలు ఇచ్చారు. కానీ అక్కడ మౌలిక వసతులు కల్పించడంలో ఘోరంగా అధికారులు, ప్రభుత్వాలు, రాజకీయ నాయకులు విఫల మయ్యారన్నారు. పేదలందరికీ అమృత్‌నగర్‌లో స్థలాలు ఇచ్చారు. దాదాపు 2300 మంది ఉన్నారు. స్థలాలు ఇచ్చి కరెంటు, మంచినీరు, రోడ్లు, హౌసింగ్ లోన్లు ఇవ్వడంలో ఆ పేదలను పట్టించుకోవడం లేదన్నారు. మౌలిక వసతులు లేకపోవడంతో వేరే వారికి డబ్బులు తీసుకొని అప్పచెబుతున్నారు. పేదవాడు అధికారులను నిలదీస్తే నీకిచ్చి 12 సంవత్సరాలైంది ఎందుకు నువ్వు ఇల్లు కట్టుకోలేదని బెదిరిస్తున్నారన్నారు. మౌలిక వసతులు లేకుండా ఎలా ఇళ్ళు నిర్మిం చుకోవాలో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా అమృత్‌నగర్‌లో మౌలిక వసతులు కల్పించి ప్రజలు ఇల్లు నిర్మించుకునేలా అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో రాముడు, మధుసూదన్‌రెడ్డి, బాబు, శారదా, రాములమ్మ, రఫీ, ఫాతిమా, హసీనా, లత, శేఖర్, చెన్నారెడ్డి, భాను, అధిక సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

# అంబవరం ప్రభాకర్‌రెడ్డికి అభినందన సభ

కడప వైద్యవిభాగం, జనవరి 28, ప్రభాతవార్త



నగరంలోని జడ్పీ కార్యాలయం వద్ద ఉన్న నిహార్ స్కిల్ సెంటర్‌లో జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి, సర్వశిక్ష అభియాన్ ప్రాజెక్టు అధికారి డా.అంబవరం ప్రభాకర్‌రెడ్డిని మౌలానా ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ షబ్బీర్ ఆధ్వర్యంలో అభినందన సభను ఏర్పాటు చేసి విద్యార్థుల సమక్షంలో ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డా.అంబవరం ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ దాదాపు 92 వేల మంది విద్యార్థులకు విద్య గురించి పలు సూచనలు, సలహాలు అందజేస్తూ అవగాహన పరచడం జరిగిందన్నారు. తల్లిదండ్రుల కష్టాన్ని వృథా చేయకుండా వారి ఆశయాలను నెరవేర్చి భారతదేశం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల శుభ సందర్భంగా కలెక్టర్ చేతుల మీదుగా జిల్లా ఉత్తమ అధికారిగా ప్రాజెక్టు ఆఫీసర్ ప్రభాకర్‌రెడ్డి అవార్డు అందుకోవడం జరిగిందన్నారు. గత 5 సంవత్సరాల నుంచి వరుసగా 5 సార్లు జిల్లా ఉత్తమ అవార్డులు రావడం హర్షణీ యమని షబ్బీర్ పేర్కొన్నారు. కార్య క్రమంలో సీఆర్ఐ సుబ్బారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు సీఆర్ఐ సునీల్ జయంత్, నిహార్ స్కిల్ సెంటర్ స్టాఫ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా జమియతె అహ్లె హదీస్ నూతన కమిటీ ఎన్నిక

కడప వైద్యవిభాగం, జనవరి 27, ప్రభాతవార్త



కడప నగరంలోని బిస్మిల్లా నగర్‌లో ఉన్న మస్జిద్ తక్వాలో వైఎస్ ఆర్ కడప జిల్లా సమీయత్ అహ్లె హదీస్ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రెసిడెంట్‌గా షేక్ బషీర్ అహ్మద్, జామయి, వైస్ ప్రెసిడెంట్ షేక్ అన్వర్ రోషిని, మొహమ్మద్ పీర్, సెక్రటరీ షేక్ మస్తాన్, జాయింట్ సెక్రటరీ మహ్మద్ నాయబ్ రసూల్, ట్రెజరర్ షేక్ మహబూబ్ ఖాన్ ఎన్నికయ్యారు. ఈ నెల 17వ తేదీ జరిగిన ఎన్నికలలో వీరు ఎంపికయ్యారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# చంద్రబాబు సీఎం కావాలని ప్రజల ఆకాంక్ష

– అమీర్‌బాబు, లక్ష్మిరెడ్డి, మన్‌మోహన్‌రెడ్డి

కడప వైద్యవిభాగం, జనవరి 28, ప్రభాతవార్త



రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా మళ్లీ చంద్రబాబు కావాలని ప్రజలు కోరుకుం టున్నారని తెదేపా నియోజకవర్గ మాజీ ఇన్‌ఛార్జి విఎస్. అమీర్ బాబు, టీడీపీ సీనియర్ నాయకులు ఆలంఖాన్‌పల్లె లక్ష్మిరెడ్డి, సింగల్ విండో మాజీ అధ్యక్షులు మదన్ మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం కడప నగరంలోని మోచంపేట శివాలయం నుంచి వైపీస్ట్రీట్, బీకేఎం స్ట్రీట్, పెద్దదర్గా వరకు బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రజలకు చంద్రబాబు ప్రవేశ పెట్టిన మేనిఫెస్టో వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. వచ్చే ఎన్నికల్లో తెదేపా గెలుపు ఖాయ మని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కడప జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు, ఇమ్రాన్, శివ, ఇలియాస్, శంకర్ యాదవ్, వెంకటేష్, ఈశ్వరయ్య, జింకా శీను, మురళీమోహన్, అయ్యవారయ్య, రాజు, ఓబుల్‌రెడ్డి, వీరభద్రయ్య, రవి, గౌస్‌పీర్, ఇస్మాయిల్, శ్రీనివాసులు, ఎన్.ఓబుల్ రెడ్డి, టీడీపీ మహిళా నాయకురాలు స్వర్ణలత, నిర్మల, మీనాక్షి, విజయలక్ష్మి, దేవి, మల్లీశ్వరి, లావణ్య, అమరావతి, స్వర్ణలత, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుని నియామకం

కడప వైద్యవిభాగం, జనవరి 28, ప్రభాతవార్త



ఇండియన్ యూత్ కాంగ్రెస్ ఏపీ రాష్ట్ర అధ్యక్షులు లక్కరాజు రామారావు ఆదేశాల మేరకు కడప జిల్లా అధ్యక్షులు బండి సుమంత్ కుమార్ జిల్లాలోని జమ్మలమడుగు, మైదుకూరు, కమలాపురం అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి జమ్మలమడుగు గంధం సునీల్‌కుమార్, మైదుకూరు, కొత్తపల్లి మల్లికార్జున రెడ్డి, కమలాపురం ఆది శివప్రసాద్‌లను నియోజకవర్గ అధ్యక్షులుగా నియమించి ఆదివారం నగరంలోని యూత్ కాంగ్రెస్ కార్యాలయంలో నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సుమంత్ కుమార్ మాట్లాడుతూ కడప జిల్లాలో యూత్ కాంగ్రెస్ బలోపేతం కోసం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడంలో యూత్ కాంగ్రెస్ క్రియాశీలకంగా పని చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు ఆదేశాలకు అనుకూలంగా యువత సమస్యలపై పోరాడాలని దేశంలో రాహుల్ గాంధీ ప్రధానిని చేయుటకు కృషి చేయాలని రాష్ట్రంలో విద్యార్థి నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలపై వారికి అండగా ఉంటూ పోరాటంలో యూత్ కాంగ్రెస్ ముందుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ ప్రొద్దుటూరు, పులివెందుల, బద్వేలు అసెంబ్లీ అధ్య క్షులు వంశీ యాదవ్, కొమ్మద్ది శ్రీసాయి, మహబూబ్ బాషా పాల్గొన్నారు.

# ఏపీఎండీసీ ఎండీ వెంకటరెడ్డికి జాతీయ అవార్డు



ఓబులవారిపల్లె, జనవరి 28, ప్రభాతవార్త

ఏపీఎండీసీ ఎండీ వీజీ వెంకటరెడ్డికి అరుదైన గౌరవం దక్కింది. ఏపీ మైనింగ్ జాతీయ అవార్డు అందించడంతో మంగంపేట గనుల శాఖలో ఆనందోత్సాహాలు జరుపుకున్నారు. అటు కార్మికులు, ఇటు ఉద్యోగులు, గ్రామస్థులు స్వీట్లు పంచుకుని సంబరాలు చేసుకున్నారు. తనదైన శైలిలో బెరైటీస్ అమ్మకాలలో సంస్థ కోట్లాది రూపాయలు ఆదాయాన్ని అందించారని ఘనతకెక్కారు. కార్యక్రమంలో ఏపీఎండీసీ ఉద్యోగులు, నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అవినీతి పాలన

– బీజేపీ నేత ఎంపీ సీఎం రమేష్

కడప కార్పొరేషన్, జనవరి 28, ప్రభాతవార్త

ప్రపంచంలోనే చాలా అరుదైన మంగంపేట బెరైటీస్‌పై వైసీపీ నాయకుల కన్ను పడిందని అందుకే ఐదేళ్లుగా అడ్డదారిలో ఒక వ్యక్తికి టెండర్లు కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని బీజేపీ నేత రాజ్యసభ సభ్యులు సీఎం రమేష్ నాయుడు ఆరోపించారు. మూడు నెలలకు ఒకసారి ధరలు ఏపీఎండీసీ నిర్ణయిస్తుంది. అలాంటిది ఐదేళ్లుగా జగన్ ప్రభుత్వం టెండర్లను గోప్యంగా ఉంచారన్నారు. మంగంపేట బెరైటీస్ టెండర్ విషయమై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామన్నారు. ఆదివారం కడప బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక ప్రభుత్వం నడుస్తోందని అవినీతి రాజ్యమేలుతోందని విమర్శించారు. మైనింగ్, ఇసుక, లిక్కర్, భూములు దోచుకుంటున్నారని ఆరోపించారు. మేడా, మిథున్‌రెడ్డితో పాటు భారతిరెడ్డి, అవినాష్‌రెడ్డి అనుచరులకు మాత్రమే బిల్లులు చెల్లిస్తున్నారని మిగతా వాటిని పట్టించుకోలేదన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు వంగల శశిభూషణ్‌రెడ్డి మాట్లాడుతూ వచ్చే నెల ఫిబ్రవరి 9, 10, 11 తేదీల్లో కడప నగరంలో అభియాన్ గావ్, పల్లెకు పోదాం చలో కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వంగల శశిభూషణ్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి బాలకృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాలకృష్ణ యాదవ్, లక్ష్మీనారాయణరెడ్డి, చలపతి, కడప అసెంబ్లీ కన్వీనర్ బైరెడ్డి మధుసూదన్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జింగిటి వెంకట సుబ్బారెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు బొమ్మన విజయ్, బీజేవైఎం రాష్ట్ర నేత పవన్‌కుమార్, అమర్‌నాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

# షర్మిల సభకు ఘనంగా ఏర్పాట్లు

కడప వైద్యవిభాగం, జనవరి 28, ప్రభాతవార్త

ఏపీసీసీ అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిలారెడ్డి కడప నగరానికి సోమవారం విచ్చేస్తున్న సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు ఘనంగా ఏర్పాట్లు చేశారు. ఆదివారం రాత్రి షర్మిలారెడ్డి ఇడుపులపాయకు విచ్చేసి బస చేస్తారు. సోమవారం ఉదయం 10.00 గంటలకు కడప, అన్నమయ్య జిల్లాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమానికి తులసిరెడ్డి, రఘురావీరారెడ్డి, ఆర్.రాజు, పల్లం రాజు తదితర ముఖ్య నాయకులు పాల్గొంటారు. ముఖ్యంగా రాయలసీమ సమస్యలపై చర్చించడం జరుగుతుందని కాంగ్రెస్ నేతలు తెలిపారు.

# విందు కార్యక్రమంలో ముక్కా రూపానందరెడ్డి

ఓబులవారిపల్లె, జనవరి 28, ప్రభాతవార్త



ఓబులవారిపల్లె మండలం పెరుమాళపల్లి కుమ్మపల్లి చేపల మడుగు ఈశ్వరయ్య నాయుడు ఆహ్వా నం మేరకు తన స్వగృహం నందు ఏర్పాటు చేసిన విందు కార్యక్రమానికి ముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్ అధినేత ముక్కా రూపానందరెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో పంతగాని నరసింహప్రసాద్, మాలే పాటి రమణయ్య నాయుడు, చలమడుగు నాగేంద్ర, హరిబాబు, బత్తిన వేణుగోపాల్‌రెడ్డి, పి.వాసుదేవరెడ్డి, గణపతిరాజు, ముక్కావారిపల్లె సర్పంచ్ అరవ శ్రీధర్, బొక్కసం సునీల్, రమణరాజు, నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

# 2 నుంచి ముక్కేషావల్లీ ఉరుసు ఉత్సవాలు

దువ్వూరు, జనవరి 28, ప్రభాతవార్త

దువ్వూరుకు సమీపంలోని పాత దువ్వూరులో వెలసిన శ్రీహజరత్ సయ్యద్ మక్కేషావల్లీ ఉరఫ్ ముక్కేషావల్లీ రహ్మతుల్లా ఉరుసు ఉత్సవాలు ఈనెల 2 నుంచి 4 వరకు జరుగుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 2న గంధం, 3వ తేదీ ఉరుసు4వ తేదీ తహలీల్ ఫాతెహ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో భాగంగా 3వ తేదీ వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతా యని అన్నదాన కార్యక్రమం ఉంటుందని ఉత్సవాలలో ప్రజలు పాల్గొనాలని నిర్వాహకులు తెలిపారు.

# ఛాంపియన్ క్రికెట్ టోర్నమెంట్ విజేతకు బహుమతులు

రామాపురం, జనవరి 28, ప్రభాతవార్త:



మండలంలోని చిట్లూరు పంచాయతీ పాలన్నగారిపల్లె సమీపంలో ఆదివారం మహ్మద్‌ఖాన్ ఆధ్వర్యంలో ఛాంపియన్ క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వ హించారు. ఈ ఛాంపియన్ క్రికెట్ టోర్నమెంటులో యూసుఫ్ జట్టుపై ఆరిఫ్‌ఖాన్ జట్టు విజయం సాధించింది. గెలుపొందిన వారికి కార్యక్రమంలో అబ్దుల్లా, అంజాద్ ఖాన్, అలీ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కుమ్మర ఆత్మీయ సమావేశం

– తెదేపాలో వంద కుటుంబాలు చేరిక

కడప వైద్యవిభాగం, జనవరి 28, ప్రభాతవార్త



కడప నగరంలోని వీడీఆర్ ఫంక్షన్ హాలులో కుమ్మర ఆత్మీయ సమావేశం నిర్వహించారు. 10వ డివిజన్ ఇన్‌ఛార్జి పట్నం వెంకట రమణ ఆధ్వర్యంలో వంద కుటుంబాలు చేరాయి. ఈ సందర్భంగా టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాసరెడ్డి, కడప నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాధవిలు వారికి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో కుమ్మర సోదరులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. వారికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 50 మద్యం బాటిళ్లు స్వాధీనం

కడప క్రైం, జనవరి 28, ప్రభాతవార్త



నగరంలోని వినాయక నగర్ సర్కిల్ వద్ద ఆదివారం అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద నుంచి రూ.10 వేలు విలువ గల 50 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకోవడం జరిగిందని తాలూకా ఇన్స్పెక్టర్ పి.రాజ తెలిపారు. తమకు రాబడిన సమాచారం మేరకు తమసిబ్బందితో దాడులు నిర్వహించి నగరానికి చెందిన ఆటో డ్రైవర్ షేక్ ఖాదర్ బాషాను అరెస్టు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా అధిక ధరకు అమ్ముకుంటూ ఉండడంతో అరెస్టు చేసి మద్యం స్వాధీనం చేసు కోవడం జరిగిందన్నారు. దాడుల్లో హెడ్ కానిస్టేబుల్ నాగరాజు, కానిస్టేబుల్ ఓబులేసులు పాల్గొన్నారు.

# 8 మంది జూదరులు అరెస్ట్

కడప క్రైం, జనవరి 28, ప్రభాతవార్త:

కడప 2వ పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో ఆదివారం 8 మంది జూదరులను అరెస్టు చేసినట్లు ఎస్సై సంజీవరాయుడు తెలిపారు. మార్కెట్ యార్డు వెనకవైపు కంప చెట్లలో జూదం ఆడుతున్నట్లు తమకు రాబడిన సమాచారం మేరకు సిబ్బందితో దాడి చేసి 8 మంది జూదరులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.4600 నగదుతో పాటు పేక ముక్కలు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.

# డ్రైనేజీ కాలువకు శాశ్వత పరిష్కారం లేదా..?



దువ్వూరు, జనవరి 28, ప్రభాతవార్త

మండలంలోని దువ్వూరులో డ్రైనేజీ కాల్వకు శాశ్వత పరిష్కారం లేక రోడ్డుపై ప్రవహించడంతో మండల ప్రజలను ఆందోళనకు గురి చేస్తోంది. మురికి కాలువల నిర్మాణానికి శాశ్వత పరిష్కారం లేదా అని ప్రశ్నిస్తున్నారు. గత కొద్ది కాలంగా వివిధ పత్రికల్లో వార్తలు మురికినీటిపై వచ్చాయి. జమ్మలమడుగు ఆర్డీవో శ్రీనివాసులు మండలానికి ఒక సారి వచ్చినప్పుడు పోలీసు స్టేషన్ వద్ద మురికి కాలువ పరిశీలించారు. డ్రైనేజీ కాలువల నిర్మాణానికి ఆర్అండ్ చర్యలు తీసుకోవాలని స్థలం ఉన్న మేరకు నిర్మాణాలు చేపట్టాలన్నారు. అనంతరం జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో జిల్లా కలెక్టరు మండలానికి వచ్చినప్పుడు దువ్వూరు ప్రజలు ఆయన దృష్టికి తెచ్చారు. వెంటనే కలెక్టరు దానిని పరిశీలించాలని స్థానిక అధికారులను ఆదేశించారు. అయితే ఇంత వరకు పట్టించుకోలేదు. శనివారం మురికి కాలువలోని మురికి తొలగించేందుకు ఏ శాఖాధికారులు చెప్పారో తెలియదు కానీ రోడ్డు పక్కనే జేసీబీతో తొలగించారు. దీంతో ప్రస్తుతం ఉన్న రోడ్డు పూర్తిగా దెబ్బతినే అవకాశం ఉంది. మురికి కాలువ ఆర్అండ్ కిందికి వస్తుంది. ఆ శాఖాధికారులు పట్టించుకోవడం లేదు. మురికి కాలువ పట్ల అధికారుల అసత్వం కనిపిస్తోంది. దువ్వూరు ప్రజలు ఈ మురికి కాలువ వల్ల అనారోగ్యానికి గురవు తున్నారు. దీనికి శాశ్వత పరిష్కారం మాత్రం చూడడం లేదు. ఇప్పటికైనా ఆర్అండ్‌బీ అధికారులు శాశ్వత పరిష్కారం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# పుణ్య కార్యం అన్నదానం

కడప వైద్యవిభాగం, జనవరి 28, ప్రభాతవార్త



కడప నగరం రవీంద్రనగర్‌లో గల హుజురా మసీదు సమీపాన ఉన్న హజ రత్ సయ్యద్ షా గౌస్ షర్మాద్ ఖాద్రి 185వ ఉరుసు ఉత్సవ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా పీఠాధిపతి సయ్యద్‌షా ఇలియాస్ బాషా ఖాద్రి మాట్లాడుతూ రెండు రోజుల పాటు ఉరుసు ఉత్సవాలను ఘనంగా నిర్వహించామన్నారు.

# ఓంకార శబ్దంతో జీవితం సుఖమయం



ప్రొద్దుటూరు, జనవరి 28, ప్రభాతవార్త

ఓం కార శబ్దంతోనే ప్రతి మానవుని జీవితం ఆనందమయంతో పాటు సుఖమయం అవుతుందని ఓం మండలి శివశక్తి అవతార్ సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు వందనీయ దేవకి మాతశ్రీ ప్రజలకు బోధించారు. ఆదివారం స్థానిక శ్రీ చౌడేశ్వరి దేవి తొగటవీర క్షత్రియ కళ్యాణ మండపంలో ఓం మండలి శివశక్తి అవతార్ సేవాసంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా మిలన మేల శివ బోలానా ధుని సత్సంగం కార్యక్రమంలో మాతా శ్రీ పాల్గొన్నారు. ఈ సంధర్భంగ వారు మాట్లాడుతూ నిత్య జీవితంలో క్రమం తప్పకుండా ఓం కార ధ్యానం చేయడం ద్వారా మానసిక ఒత్తిడిని దూరం చేసుకోవచ్చని సవాళ్లను సులభంగా అధిగమించవచ్చని చెప్పారు. ప్రతి ఒక్కరూ జీవహింసను చేయకుండ శాఖాహార మును మాత్రమే భుజించాలని పిలుపునిచ్చారు. యాంత్రిక జీవన విధానం వల్ల ప్రజలు నిత్యం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ధ్యానం ద్వారా ప్రశాంతత లభిస్తుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ సాటి వారితో మర్యాదగా నడుచుకోవాలని సమాజంలో సహృద్భావ వాతావరణాన్ని తీసుకురావాలని దేవకి మాతాశ్రీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఓం మండలి సంస్థ జాతీయ నాయకులు ద్వారకాదేవ్, విజయ్‌దేవ్, అంజనాదేవి, స్థానిక నాయకులు ప్రొద్దుటూరు ఇంచార్జ్ అవ్వారు సుబ్బరామయ్య, ఉప్పల వెంకటరమణ, లీలావతి దేవి, శివకుమారిదేవి, తిరుపతి దేవ్,మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీడి ఆధ్వర్యంలో ఓటు అవగాహన ర్యాలీ




ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 28, ప్రభాతవార్త

రాణి తిరుమల దేవి డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ నాలుగవ రోజు కళా శాల ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు లో భాగంగా నాలుగవ రోజు బొజ్జ వారిపల్లె గ్రామంలో ఓటర్ అవేర్నెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా గ్రామ వీధులలో ఓటర్లను చైతన్యపరుస్తూ వివిధ స్లోగన్ లతో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో గ్రామ ప్రజలు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వెంకటేశ్వర్ రెడ్డి, అధ్యాపకులు, అధ్యా పకేతర బృందం పాల్గొన్నారు.

# పశువుల భీమాను సద్వినియోగం చేసుకోవాలి

చిట్వేలి, జనవరి 28 ప్రభాతవార్త

చిట్వేలి మండల పరిధిలోని పాడిరైతులు పశువుల భీమాను సద్వినియోగం చేసుకోవాలని ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు కెడి వరప్రసాద్ ఆదివారం పత్రిక ప్రకటనలో తెలిపారు. 30 వేల రూపాయల విలువ గల పాడి పశువుకు 80 శాతం సబ్సిడీతో 400 రూపాయలు చెల్లించి మూడు సంవత్సరాల వరకు భీమాను పొందవచ్చని తెలిపారు. మేకలకు, గొర్రెలకు కూడా తక్కువ మొత్తంలో భీమాను చేసుకోవచ్చు అన్నారు. తమ తమ సచివాలయ పరిధిలోని పశు సంబంధిత ఉద్యోగులు కలిసి మరిన్ని వివరాలు పొందాలన్నారు.

# 32 మద్యం బాటిళ్లు స్వాధీనం ...కేసు నమోదు



కడప క్రైం, జనవరి 28, ప్రభాతవార్త:

కడప పాత బైపాస్ వద్ద ఎస్.రాజా అనే వ్యక్తి వద్ద 32 మద్యం బాటిళ్లు ఉండడంతో అతన్ని అరెస్టు చేసి వాటిని స్వాధీనం చేసుకున్నట్లు చిన్నచౌకు ఎస్సై పి.రవికుమార్ తెలిపారు. ఆయన వివరాల మేరకు నగరానికి చెందిన రాజా ఆటో డ్రైవరుగా పని చేస్తూ అక్రమంగా మద్యం విక్రయిస్తుండడంతో అతని వద్ద ఉన్న రూ.3840 విలువ గల 32 మద్యం బాటిళ్లను సీజ్ చేసి అతన్ని అరెస్టు చేయడం జరిగిందన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# రాయలసీమ ద్రోహి జగన్‌మోహన్‌రెడ్డి

టిడిపి ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే ఆర్. రమేష్‌కుమార్‌రెడ్డి



రాయచోటి, జనవరి 28, ప్రభాత వార్త :

అసలు సిసలైన రాయలసీమ ద్రోహి మీ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అని, అభివృద్ధి గురిం చి మాట్లాడే అర్హత నీకు లేదని, ఆ అర్హత ఎప్పుడో కోల్పోయావని, నీవు అవినీతి కలెక్టర్‌తో ఏర్పాటు చేసుకున్న స్నేహబంధం వల్ల భూ దందాకు నిలయంగా రాయచోటి మారిందని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డిపై రాయచోటి తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే ఆర్. రమేష్‌కుమార్‌రెడ్డి నిప్పులు చెరిగారు. ఆదివారం ఉదయం స్థానిక తెలుగుదేశం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం నిర్వహించారు. శనివారం పీలేరులో జరిగిన రా....కదలి...రా సభ విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మీరు కలెక్టర్ కలిసి చేసిన అవినీతిపై మొట్ట మొదటి ఎంక్వైరీ వేపిస్తామని ఆయన హెచ్చరించారు. కృష్ణానది జలాలు రాయ చోటికి తెప్పిస్తా ఓటు అడుగుతా అని బ్యానర్లు వేసుకున్నావు నీకు సిగ్గుశరం ఉందా, ఏ ఒక్క ప్రాజెక్టుకు అయినా నీరు చేరిందా అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోతే నిర్వాసితులకు ఇప్పటి వరకు నష్టపరిహారం చెల్లించలేని మీ ప్రభుత్వం మీరు అభివృద్ధి గురించి మాట్లాడుతున్నారా ? ఎక్కడ చూసినా దోపిడీ, దందా ఇవి మాత్రమే మీ అభివృద్ధి అనుకుంటే అంతకన్నా సిగ్గుచేటు ఇంకొకటి లేదని ఆయన అన్నారు. మీ ముఖ్యమంత్రి, మంత్రులకు, ఎమ్మెల్యేలకు చంద్రబాబునాయుడును విమర్శించే స్థాయి కాదని అన్నారు. ధైర్యం ఉంటే ప్రజాక్షేత్రంలోకి వెళ్తే తెలుస్తుందని, ప్రజలంతా ఎలా అసహ్యహించుకొంటున్నారో రేపు ఎన్నికల్లో చూపిస్తారని ఆయన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై మండిపడ్డారు.ఒకరిమీద వేలు ఎత్తి చూపడం కాదని తమ వైపు నాలుగు వేళ్ల చూపిస్తాయన్న విషయాన్ని ఈ ఎమ్మెల్యే మరిచిపోయాడని రమేష్‌కుమార్‌రెడ్డి అన్నారు.

**ముస్లీం మైనార్టీలకు తీవ్ర అన్యాయం**

రాష్ట్రంలో మైనారిటీ సోదరులకు ఎన్నడూ లేని విధంగా తీవ్రమైన అన్యాయం జరిగిందని అన్నారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అమలు చేసిన సంక్షేమ పథకాలను మీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మొత్తం తీసివేసిందని, ఏ ఒక్క పథకం కూడా ముస్లీం మైనార్టీలకు ఉపయోగపడే విధంగా లేదని ఆయన అన్నారు. రిజర్వేషన్లు కల్పించామని చంకలు గుద్దుకోవడం కాదని, రిజర్వేషన్ కల్పించినంత మాత్రానా ఏ ఒక్క ఉద్యోగం అయినా భర్తీ చేశావని, క్యాలెండర్ ఎక్కడ అని ప్రశ్నించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్‌బాషా, రాయచోటి రూరల్ అధ్యక్షులు మురికినాటి వెంకట సుబ్బారెడ్డి, సంబేపల్లి మాజీ జడ్పిటిసి మల్లు నరసారెడ్డి, మండల అధ్యక్షులు చిన్న రెడ్డెయ్య యాదవ్, చిన్నమండెం మండలం అధ్యక్షులు బెల్లం నరసింహారెడ్డి, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు దివ్యకుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

# ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శిగా శ్రీహరి

గాలివీడు, జనవరి 28(ప్రభాతవార్త):



వైఎస్ఆర్‌సీపీ ఎస్సీ సెల్ విభా గంలో అన్నమయ్య జిల్లా కార్య దర్శిగా శ్రీహరి ని నియమించి నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 26వ తేదీన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లా ఎస్సీ విభాగంలో వివిధ హోదాల్లో పలువురిని నియమించగా మండల కేంద్రంలోని గాలి వీడు పట్టణానికి చెందిన వండాడి శ్రీహరిని కార్యదర్శిగా నియమించా రన్నా రు. తన నియామకానికి సహకరించిన వైస్ ఎంపీపీ యదుభూషణ్‌రెడ్డి, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ జిల్లాలోని ఎస్సీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

# టీడీపీ కార్యకర్తల కుటుంబాలకు ఆర్థికసాయం

– రూ.లక్ష ప్రకటించిన ఎన్నారై టీడీపీ నాయకులు చెంచు వేణుగోపాల్‌రెడ్డి

గాలివీడు, జనవరి 28(ప్రభాతవార్త):



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన టీడీపీ కార్యకర్త రామాంజ నేయులు గాయపడిన గణేష్ కుటుం బాలకు రూ.50 వేలు చొప్పున రెండు కుటుంబాలకు లక్ష రూపా యలు ఆర్థిక సహాయం అందివ్వ నున్నట్లు ఎన్ఆర్ఐ టీడీపీ నాయ కులు చెంచు వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం లోని గోరాన్‌చెరువు గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్తలు రామాంజ నేయులు, గణేష్‌లు శనివారం పీలేరులో చంద్రబాబు సభకు వెళ్లి వస్తుండగా మార్గమధ్యలో ప్రమాదవశాత్తూ రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందడం, ఇంకొ కరు తీవ్ర గాయాలపాలవ్వడం దురదృష్టకరమని విచారం వ్యక్తం చేశారు. తక్షణ కర్తవ్యంగా తన వంతు వారి ఇరువురి కుటుంబాలకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందివ్వనున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

# యువగళం కీలక సభలకు చంద్రబాబు అభినందనలు

రాజంపేట అర్బన్, జనవరి 28 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన యువగళం పాదయాత్రకు ఏడాది పూర్తయిన సందర్భంగా టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం పీలేరులో యువగళం కీలక సభ్యులను ప్రత్యేకంగా అభినంధించి కేక్ కట్‌చేసి మొదటి వార్షికోత్సవ సంబరాన్ని ఘనంగా నిర్వహించినట్లు యువగళం రూట్‌మ్యాప్ కోఆర్డినేటర్, మండల టిడిపి అధ్యక్షులు కెకె చౌదరి పేర్కొన్నారు. ఒక్క అడుగుతో ప్రారంభమైన ఈ పాదయాత్ర వేలాది మైళ్లను దాటుతూ ప్రజా సమస్యలను తెలుసకుంటూ ఆదుకుంటామన్న భరోసా కల్పించిందని మా యువ నాయకులు లోకేష్‌కు రాజకీయంపై, ప్రజా సమస్యలపై, పాలక పక్ష నిరంశకుశ పాలనపై ఉన్న పట్టును తెలిపిందన్నారు. పాలక పక్షం చేసిన ఎద్దేవాను తుడిచిపెట్టిందన్నారు. ఈ అవకాశం కల్పించిన లోకేష్‌కు, కిలారి రాజేష్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ పార్టీ విజయానికి విధేయునిగా ఉంటానని కెకె చౌదరి తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ఓబులవారిపల్లె, జనవరి 28, ప్రభాతవార్త:

చిన్నఓరంపాడు క్రాస్ రోడ్డు సంగటి హోటల్ వ్యాపారం చేసే రామయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే చిన్నఓరంపాడు పంచాయతీ పద్మశాలీ కాలనీకి చెందిన రామయ్య రోడ్డు దాటుతుండగా పొలంపేట గ్రామానికి చెందిన వ్యక్తి ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



**పాసుపోర్టు పోయినది**

మిట్టపల్లి నవీన్ కుమార్‌రెడ్డి తండ్రి యం. ధర్మారెడ్డి, డోర్.నెం.5/86, పాపిరెడ్డిగారిపల్లి, తూముకుంట (గ్రా), గాలివీడు (మం), అన్నమయ్య జిల్లా, ఎ.పి. గాలివీడు బస్టాండులో నా పాస్‌పోర్టు పోయినది. నెం.ఎన్. 3997176 దొరికిన వారు ఈ సెల్ నెం.కు తెలుపగలరు. 9440184743,

## నేరేడు కొండ రాయుడికి ప్రత్యేక పూజలు

తంబళ్లపల్లె, జనవరి 28, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలం జింజరపెంట పంచాయతీ పరిధిలోని నేరేడు కొండలో వెలసిన శ్రీనేరేడు కొండరాయుడు(వెంకటేశ్వరుడు) స్వామికి ఈనెల 31వ తేదీన ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి హాజరై స్వామి వారికి ప్రత్యేక అర్చనలు, పూజలు, అభిషేకాలు, దూపదీప నైవేద్యాలు సమర్పిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా నేరేడు కొండ రాయుడు స్వామి ఆలయ ప్రాంగణంలో నేరేడు కొండ రాయుడు స్వామి ఆలయ ప్రాంగణంలో నాయిని చెరువుపల్లి పోతుల కృష్ణప్ప కళాకారుల బృందం ప్రత్యేక భజన కార్యక్రమాలతో పాటు స్థానిక కళాకారుల బృందంతో హరినామ సంకీర్తన, పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని అదే విధంగా పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

## వైద్య శిబిరాలతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

కలికిరి, జనవరి 28, ప్రభాతవార్త:



మండలంలోని మేడికుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వైద్యాధికారులు చిన్నరెడ్డప్ప, డా. కావ్యగంధల ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లో వైద్యశిబిరాలు నిర్వహిస్తూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారు. మండలంలో ఇటీవల జరిగిన ఆరోగ్యసురక్ష, గ్రామీణ ప్రాంతాల్లో తరచూ వైద్య శిబిరాలు ఎనిర్వహిస్తున్నారు. మేడికుర్తి ఆసుపత్రి, 104 సిబ్బంది సమన్వయంతో శిబిరాలు నిర్వహించి గర్బవతులకు, బాలింతలకు, చిన్నపిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నారు. దీంతో ప్రజలు ఏ చిన్న ఆరోగ్య సమస్య వచ్చినా శిబిరాలకు వెళ్లి వైద్యసేవలు పొంది ఆరోగ్యంగా జీవిస్తున్నారు. ఈ హెల్త్‌క్యాంప్‌లు మండలంలోని 14 పంచాయతీల్లో నిర్వహిస్తుండడం ప్రజలకు ఉపయోగకరంగా ఉంది. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ హేమలత, ఫార్మాసిస్ట్ భారతి, ల్యాబ్ టెన్నీషియన్ సందీప్, ఎంఎల్‌హెచ్‌పీలు సాహిదా, ఏఎన్‌ఎంలు రమాదేవి, ఆశా కార్యకర్తలు ఖాదర్‌బి, సుమలత, మంజుల, 104 సిబ్బంది సయ్యద్, ఆశా తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారా విక్రేతలు అరెస్ట్

– 15 లీటర్లు నాటు సారా స్వాధీనం

కలికిరి, జనవరి 28, ప్రభాతవార్త:



కలికిరి మండలంలో ఆదివారం వాల్మీకిపురం సీఐ సురేష్‌కుమార్ ఆదేశాల మేరకు ఏఎస్సై ఎన్.మధుసూదనాచారి నాటు సారా స్థావరాలపై తన సిబ్బందితో విస్తృత దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో కలికిరి పాత బస్టాండులో నాటు సారా విక్రయిస్తున్న ఓ మహిళ తులసిని అదే విధంగా ఇందిరమ్మ కాలనీలో నాటు సారా విక్రయిస్తున్న గంగాధర్‌ను అదపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 15 లీటర్లనాటు సారా స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందన్నారు. ఈ దాడుల్లో హెడ్‌కానిస్టేబుళ్ల రాజేంద్రప్రసాద్, మనోహర్, కొండప్ప, మహిళా కానిస్టేబుల్ గాయత్రి, సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మాజీ సర్పంచ్

ములకలచెరువు, జనవరి 28 ప్రభాతవార్త :



రోడ్డు ప్రమాదంలో మాజీ సర్పంచ్ మృతి చెందిన సంఘటన శనివారం రాత్రి మండలంలో జరిగింది. స్థానికుల కథనం మేరకు వివరాలిలావున్నాయి. ములకలచెరువు మండలం పత్తికోటకు చెందిన రెడ్డప్పరెడ్డి(70) గతంలో దేవులచెరువు సర్పంచ్‌గా పనిచేశాడు. రెడ్డప్పరెడ్డి శనివారం రాత్రి సొంత పనులపై వేపూరికోటకు వచ్చి పనులు ముగించుకొని తిరిగి స్వగ్రామానికి వస్తుండగా ఎదురుగా వస్తున్న ద్విచక్రవాహనం ఢీ కొంది. ఈ ఘటనలనో గాయపడిన రెడ్డప్పరెడ్డిని 108లో మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్సలు పొందుతూ మృతి చెందాడు. రెడ్డప్పరెడ్డి మృతి తెలుసుకొన్న ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే లక్ష్మీదేవమ్మ, టిడిపి నేత జయచంద్రారెడ్డి, మండలంలోని ప్రజాప్రతినిధులు మృతదేహానికి నివాళులర్పించి కుటుంబసభ్యులకు ప్రగాడ సంతాపం తెలిపారు.

## ఘర్‌వాపసి కార్యక్రమంలో రెడ్డిసాహెబ్



మదనపల్లె, జనవరి 28 ప్రభాతవార్త :

ఘర్ వాపసి కార్యక్రమంలో భాగంగా మదనపల్లె రూరల్ మండలం పొన్నూటిపాలెంలో మాజీ ఎంపిటిసి అమర్‌నాథ్‌రెడ్డి, సీనియర్ నాయకులు భయ్యారెడ్డిని కలసి కాంగ్రెస్‌పార్టీలోకి నియోజకవర్గ నాయకులు రెడ్డిసాహెబ్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీని ఇదివరలో వీడిన వారందరూ తిరిగి పార్టీలో చేరుతుండడం శుభసంకేతంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ మెన్‌పేస్టును వివరించారుర. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు సురేంద్రరెడ్డి, సోమశేఖర్, నారాయణరెడ్డి, శరత్‌కుమార్‌రెడ్డి, బయ్యారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్‌దారునిపై కరుణించిన జయచంద్రుడు



బి.కొత్తకోట, జనవరి 28, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె నియోజకవర్గంలో ఓ నిరుపేద వృద్దునికి ఈ ప్రభుత్వం పెన్షన్ మంజూరు చేయకపోవడంతో తెదేపా నియోజకవర్గ నాయకుడు దాసిరిపల్లి జయచంద్రారెడ్డి తీవ్రంగా స్పందించి తెదేపా ప్రభుత్వం వచ్చేంత వరకు నేనే పెన్షన్ ఇస్తానని భరోసా ఇస్తూ తొలి విడత పెన్షన్ రూ.3వేలు అందజేయడంతో ఆ వృద్దుడు ఆనందంతో జయచంద్రారెడ్డిని పెద్ద మనసుతో ఆశీర్వదించాడు. పెద్ద తిప్పసముద్రం మండలం పట్టెంవాండ్లపల్లె పంచాయతీ మొరుసుపల్లికి చెందిన పెద్దపాలెం రామయ్యకు గతంలో పెన్షన్ వచ్చేది. అయితే ఈ మధ్య గడప గడపకు ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా గ్రామానికి రాగా రామయ్య మా గ్రామంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని నాయకులకు ఫిర్యాదు చేశారు. అనంతరం ఏం జరిగిందో ఏమో రామయ్యకు పెన్షన్ స్థానికంగా గల వాలంటీరు నిలుపుదల చేశారు. దీంతో అవాక్కయిన రామయ్య దిక్కుతోచని స్థితిలో పడ్డాడు. విషయం తెలుసుకున్న జయచంద్రారెడ్డికి విన్నవించుకొని తన గోడు వెల్లబోసుకున్నాడు. స్పందించిన ఆయన తక్షణంగా పెన్షన్ రూ.3వేలు అందజేసి తన దాతృత్వం చాటుకోవడంతో ప్రజలు ఆయనను ప్రశంసించారు. ఆయన వెంట మురుసుపల్లి కృష్ణారెడ్డి, ప్రసాద్‌రెడ్డి, రామచంద్ర, రమేష్‌రెడ్డి, ఆంజనేయులు, అంజి, హరీష్, పట్టా చంద్రమోహన్‌రెడ్డి, రాజారెడ్డి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి సంఘం కార్యాలయం ప్రారంభం

మదనపల్లె, జనవరి 28 ప్రభాతవార్త :



వాల్మీకుల అభ్యున్నతి, శ్రేయస్సుకు కృషి చేస్తున్నట్లు ఏపి వాల్మీకి సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. ఆదివారం పట్టణంలోని పిఅండ్‌టి కాలనీలోని వాల్మీకి సంఘం కార్యాలయాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పులి శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్నా వాల్మీకుల స్థితిగతులు మారడం లేదన్నారు. ఎస్‌టి పునరుద్దరణ బిల్లు తీవ్ర జాప్యం జరుగుతోందతన్నారు. వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చే వరకు పోరాటాలు కొనసాగిస్తామన్నారు. వాల్మీకులకు ఎలాంటి సమస్యలు వచ్చినా కార్యాలయం వచ్చి సమస్యలపై చర్చించవచ్చునన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సద్దల జయసింహా, పట్టణ అధ్యక్షులు వరుసల మంజునాథ్, కంచర్ల నరసింహులు, బొంత సోమశేఖర్, సాకే శ్రీనివాసులు, రామక్రిష్ణ, నిర్మలమ్మ వాల్మీకులు పాల్గొన్నారు.

## ఆదిత్య ఇంజనీరింగ్ కళావాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

మదనపల్లె, జనవరి 28 ప్రభాతవార్త :



పట్టణ సమీపంలోని పుంగనూరు రోడ్డులోని ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. పూర్వ విద్యార్థులు 2009–2013, 2010–14 ఏడాదికి చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. వీరితో పాటు పూర్వ అద్యాపకులు పాల్గొన్నారు. అపూర్వ కలయిక విద్యార్థులు కళాశాలలోని జ్ఞాపకాలను గుర్తించుకొని ఆనందించారు. అప్పటి అధ్యాపకుల సూచనలు, సలహాలు పాటించడంతోనే ఉన్నత స్థానాల్లో ఉన్నామని పలువురు తెలిపారు. పూర్వ విద్యార్థులను కలుసుకొని కార్యక్రమంలో పాల్గొన్నందుకు సంతోషంగా ఉందని అధ్యాపకులు తెలిపారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రొపెసర్లు శివరామిరెడ్డి, సలీమా, అమర్‌నాథ్‌రెడ్డి, మధుసాయి తదితరులు పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్తల సమస్యలు పట్టించుకోని ప్రభుత్వాలు

ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ

మదనపల్లె, జనవరి 28 ప్రభాతవార్త :



పట్టణంలోని ఎస్టీయూ కార్యాలయంలో ఆశా కార్యకర్తల సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనేక ఏళ్ళుగా ఆశా కార్యకర్తల వద్ద పనులు చేయిస్తూ వారి సమస్యలు, సంక్షేమం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విస్మరిస్తున్నారని తెలిపారు. గర్బవతులు, బాలింతలకు ప్రజలకు అనేక వైద్యసేవలు అందిస్తున్న ఆశా కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులగా గుర్తించ కనీస వేతనం అమలు చేయకుండా విస్మరిస్తున్నారన్నారు. అంగన్‌వాడీ, మున్సిపల్, సర్వశిక్షా అభియాన్ ఉదన్యోగుల సమస్యలు పరిష్కరించడంలో చొరవ చూపుతున్న రాష్ట్ర ప్రభుత్వం ఆశా కార్యకర్తల సమస్యలు పట్ట, వారి సంక్షేమం పూర్తిగా విస్మరిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపి ఆశా వర్కర్స్ యూనియర్ జిల్లా అధ్యక్షురాలు ధనలక్ష్మి, ఏఐటియుసి పట్టణ కార్యదర్వ తిరుమల, కుమారి, కల్పన, రేఖా, విమల, రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.

## ఏపిఎంఎస్ జిల్లా అధ్యక్షులుగా విజయకుమార్

మదనపల్లెక్రైం, జనవరి 28 ప్రభాతవార్త :



పట్టణంలోని జడ్పిహైస్కూల్‌లో ఆదివారం ఏపిఎంఎస్ నూతన కార్యవర్గం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఏపిఎంఎస్ జిల్లా అధ్యక్షులుగా విజయకుమార్, జనరల్ సెక్రటరీ భాస్కర్, కోశాదికారి డి.భాస్కర్‌రెడ్డి, హానరల్‌బుల్ అధ్యక్షులుగా వెంకట్రామయ్య, అసోసియేట్ అధ్యక్షులుగా హరి, విజయకుమార్‌లు ఎన్నికయ్యారు.

## టెన్త్ ఉత్తీర్ణతపై విద్యార్థులకు మెలుకవలు

మదనపల్లెక్రైం, జనవరి 28 ప్రభాతవార్త :

పదవ తరగతి విద్యార్థులు ఉత్తీర్ణత శాతాన్ని పెంచుకోవడానికి పాటించాల్సిన మెలుకవలు తెలుసుకుంటు సులభంగా ఉత్తీర్ధశాతాన్ని పెంచుకోవచ్చునని భాస్కర్‌రెడ్డి తెలిపారు. ఈ మెలికవలను పాటిస్తే కనీసం పదవ తరగతిలో పాసు మార్కులైనా రావచ్చునని తెలిపారు. మొబైల్‌లో సులభంగా ఆన్‌లైన్‌లో క్యూజ్ నెలా నిర్వహించాలి అన్న అంశాలపై తెలిపడం జరుగుతుందన్నారు.

## మైనార్టి కార్యనిర్వాహక కార్యదర్శిగా పీరాసాహెబ్

వేంపల్లె, జనవరి 28, ప్రభాతవార్త ః



టీడీపీ మండల మైనార్టి కార్యనిర్వాహక కార్యదర్శిగా పీరాసాహెబ్‌ను నియమించినట్లు మండల టీడీపీ కన్వీనరు రామమునిరెడ్డి, మైనార్టి కన్వీనరు తెలంగాణవలిలు తెలిపారు. వేంపల్లెలోని గరుగువీధికి చెందిన పీరాసాహెబ్‌ను మైనార్టి కార్యనిర్వాహక కార్యదర్శిగా నియమిస్తూ నియామకపత్రాన్ని మండల కన్వీనరు రామమునిరెడ్డి ఆదివారం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పీరాసాహెబ్ పాల్గొనడంతో పార్టీ గుర్తించి పదవిని ఇచ్చినట్లు చెప్పారు. అలాగే షేక్ అల్బాకాష్‌ను కార్యవర్గ సభ్యుడిగా నియమించినట్లు తెలిపారు. టీడీపీ పార్టీలో ముస్లిం మైనార్టిలకు సముచితస్థానం కల్పించడం జరుగుతుందన్నారు. పులివెందుల అసెంబ్లీలో టీడీపీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు సైనికులుగా పనిచేయాలని కోరారు. పార్టీకోసం పనిచేసే ప్రతి కార్యకర్తను పార్టీ గుర్తించి పదవులు ఇవ్వడం జరుగుతుందన్నారు. పదవులు పొందిన నాయకులు మరింత బాధ్యతగా పనిచేయాలన్నారు. తనకు పదవి వచ్చేందుకు కృషిచేసిన జిల్లా అధ్యక్షుడు లింగారెడ్డి, మండల పరిశీలకుడు రఘునాథరెడ్డి, మండల కన్వీనరు రామమునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టరు మహమ్మద్ షబ్బీర్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్, మైనార్టి కన్వీనరు తెలంగాణ వలి, నిమ్మకాయల మహమ్మద్ దర్బార్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలని కార్యనిర్వాహక కార్యదర్శి పీరాసాహెబ్ చెప్పారు. బాధ్యతగా పనిచేసి పులివెందుల అసెంబ్లీ ఇన్‌ఛార్జి బీటెక్ రవి గెలుపుకోసం పనిచేస్తామని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు జగన్నాథరెడ్డి, రైతు విభాగం జిల్లా అధ్యక్షులు బాలస్వామిరెడ్డి, మడక శ్రీనివాసులు, వేమా కుమార్, మహబూబ్‌షరీఫ్, అల్లాబకాష్, మారుతిలు పాల్గొన్నారు.

## నేటితో ముగియనున్న ఇంటర్ తత్కాల్ స్కీమ్

పీలేరు, జనవరి 28 ప్రభాతవార్తః

ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి సౌరభ్‌గౌర్ ఆదేశాల మేరకు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు 2024 పరీక్ష ఫీజు తత్కాల్ స్కీమ్ నేటితో ముగియనున్నదని అన్నమయ్య జిల్లా ఇంటిర్మీడియట్ డీఐఈఓ కష్ణయ్య తెలిపారని పీలేరుకు చెందిన జిల్లా ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం అధ్యక్షులు నాగసురేష్ ఓ ప్రకటనలో తెలిపారు. అపరాధ రుసుం రూ.3వేలతో పరీక్ష ఫీజు కట్టవచ్చునని ఆయా కళాశాలలో సాయంత్రం 5గంటల వరకు కట్టవచ్చునన్నారు. ప్రిన్సిపాళ్లు తమతమ కళాశాలల్లో ఉండి విద్యార్థుల ఫీజులు కట్టించుకోవాలని తెలిపారు. ఈఅవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కోర్టు నిర్ణయం అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

కేవి.పల్లె, జనవరి 28 ప్రభాతవార్తః



కోర్టు పరిధిలో ఉన్నటువంటి భూమిలో ప్రభుత్వం నుంచి ఎటువంటి ఉత్తర్వులు లేకున్నా అతిక్రమించి జేసీబీలతో చదును చేస్తున్న పట్టించుకోని రెవెన్యూ అధికారుల తీరుపై బాధితులు సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి టీఎల్ వెంకటేష్‌ను సంప్రదించగా ఆయన స్థలం పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ మఠంపల్లె గ్రామ పంచాయతీ సర్వే నెంబర్లు పీలేరు సివిల్ కోర్టులో కేసు నడుస్తున్న ఏమాత్రం లెక్కచేయకుండా జుబేర్ అహ్మద్‌కు కోర్టు ఎటువంటి అనుమతులు ఇవ్వకున్నా దౌర్జన్యంగా కేవిపల్లె మండలం మఠంపల్లె గ్రామ పంచాయతీ కలికిరివాండ్లపల్లె సంబంధించినటువంటి చిరంజీవి అమ్మ, హరి భూమిలో జేసీబీలతో చదునుచేయడాని వారు ఆక్షేపించారు. ఆక్రమంలో మీకు గౌరవ కోర్టు గాని ప్రభుత్వం నుంచి ఉత్తరాలు వచ్చింటే చూపించి చదునుచేసుకో అని జుబేర్ అహ్మద్ అనుచరులకు చెప్పగా అతని వద్ద ఎటువంటి సమాధానం లేనప్పటికి వీళ్ల పైనే దౌర్జన్యం చేసే పరిస్థితి వచ్చింది. అయినప్పటికి రెవెన్యూఅధికారుల తీరులో ఎలాంటి చలనం లేకపోవడం శోచనీయమన్నారు. ఇకనైనా ప్రభుత్వ ఉన్నతాధికారులు స్పందించి ఆ సర్వే నెంబర్లు సంబంధించిన భూమి కోర్టు పరిధిలో ఉన్నందున గౌరవ కోర్టు నుంచి ఉత్తర్వులు వచ్చేంతవరకు పొలంలో ఎటువంటి చదును కార్యక్రమాలు జరగకుండా చూడాలని టీఎల్ వెంకటేష్ సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి కోరారు.

## బీజేపీ రాజంపేట పార్లమెంటు కన్వీనర్‌గా రఘురామిరెడ్డి

పీలేరు, జనవరి 28 ప్రభాతవార్తః



రాజంపేట పార్లమెంటు కన్వీనర్‌గా బీజేపీ సీనియర్ నాయకులు పాపిరెడ్డిగారి రఘురామిరెడ్డి నియమితులైయ్యారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పార్టీ ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి పిలుపు మేరకు రఘురామిరెడ్డికి ఆదేశాలిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ పార్టీకు నేను అందించిన సేవలకు గుర్తింపుగా నామీద నమ్మకంతో భరోసా బాధ్యతతో పదవి ఇవ్వడంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఆయన విద్యార్థి దశ స్కూల్ పీపుల్ లీడర్ ఎస్‌పీఎల్‌గా ఉన్నప్పటి నుంచి రాజకీయ అనుభవం, పలు పార్టీల్లో పనిచేసినట్లు తెలిపారు. రాజంపేట పార్లమెంటు పరిధిలో వచ్చే ఎన్నికల్లో బీజేపీ పార్టీ బలోపేతానికి నాయకులు కార్యకర్తలతో కలిసి పార్టీ గెలుపుకు సహకారాలు అందిస్తూ అన్ని విధాలుగా కషిచేస్తానన్నారు. 2019 ఎన్నికల ముందు బీజేపీ తీర్థం పుచ్చుకున్న రఘురామిరెడ్డి రాష్ట్ర కార్యదర్శి నెల్లూరు, చిత్తూరు జిల్లాల ఇన్‌ఛార్జిగా పనిచేసిన అనుభవం ఉంది. రాజకీయ ప్రముఖ నాయకుడిగా పేరు పొందిన తిమ్మాపురం రఘునాథరెడ్డికి పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

## మహిళలలో ఆత్మగౌరవం నింపే పథకమే మహాశక్తి

– నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి బీటెక్ రవి

పులివెందుల, జనవరి 28, ప్రభాతవార్త ః



రాష్ట్రంలో మహిళలలో ఆత్మగౌరవం నింపేందుకు ఏర్పాటు చేసిన పథకమే మహాశక్తి పథకం అని, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒక్క ఛాన్స్ అని చెప్పి ప్రజాస్వామ్య వ్యతిరేక పాలన చేస్తున్నారని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి బీటెక్ రవి, ఆయన సతీమణి లతారెడ్డిలు అన్నారు. పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని నగరిగుట్ట, మంగళివీధి, బంగారు వీధులలో ఆదివారం బీటెక్ రవి, ఆయన సతీమణి లతారెడ్డిలు కలిసి బాబు షూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడుతూ టీడీపీ ప్రకటించిన మేనిఫెస్టోలోని ఆరు పథకాలతో ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ చేకూరుస్తుందన్నారు. ఇంటింటికీ వెళ్తూ ప్రతి ఒక్కరినీ అప్యాయంగా పలకరిస్తూ వారి కష్టాల్ని తెలుసుకుంటూ ఈ రాక్షసపాలన ధోరణిని ప్రజలకు వివరిస్తూ టీడీపీ మేనిఫెస్టో కరపత్రాలను పంచుతూ రాబయే ఎన్నికల్లో టీడీపీకి ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ మాజీ అధ్యక్షుడు మద్దూరి వెంకటరామిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు కొరియర్ ప్రసాద్‌రెడ్డి, వన్నూరప్ప, శ్రీను, స్పైర్ బాషా, ఎన్నోబుల్ శ్రీను, ఆకుల ప్రసాద్, జిల్లా పార్లమెంటరీ కార్యదర్శి బొజ్జా మైసూరారెడ్డి, మార్కెట్ కమిటి మాజీ ఛైర్మన్లు తూగుట్ల మధుసూదన్‌రెడ్డి, తూగుట్ల రాఘవరెడ్డి, లింగాల మండల కన్వీనరు విశ్వనాథరెడ్డి, రాష్ట్ర కార్మిక విభాగపు కార్యదర్శి నల్లగారి భాస్కర్‌రెడ్డి, రాష్ట్ర మైనార్టి నాయకులు మహబూబ్ బాషా, ఖాసింవలి, ఓబుళ సోమేశ్వర, దిగువపల్లె అమర్, బింగి లక్ష్మిదేవి, ఖాసింబి, వరలక్ష్మి, లక్ష్మిదేవి, ఓబుళ లక్ష్మిదేవి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బద్దెన కవిరాజు విగ్రహ ఆవిష్కరణ

బద్వేల్ రూరల్, జనవరి 28, ప్రభాతవార్త ః



బద్వేల్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సుమతీ శతక కర్త, కవిరాజు అయినటువంటి బద్దెన విగ్రహావిష్కరణ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు హంస అవార్డు గ్రహీత మరియు ప్రముఖ అవగాహన కవి డాక్టర్ నరాల రామారెడ్డి మాట్లాడుతూ నాటి కాకతీయుల సామ్రాజ్యంలో సామంత రాజుగా కవిగా ఉంటూ సుమతి శతకాన్ని మరియు "నీతి శాస్త్ర ముక్తావళి" గ్రంథాల ద్వారా సరళంగా సులువుగా సూటిగా సరసంగా ఉండే పద్యాలను నాటి నుంచి నేటి వరకు పామరులకు సైతం ఆయన రాసిన గ్రంథాలు నేటి సమాజానికి ఒక నైతిక విలువలు పెంపొందించి దిశగా ఎంతగానో ఉన్నాయని కొనియాడారు. అదేవిధంగా డిప్యూటీ కలెక్టర్ పి. ధర్మచంద్రారెడ్డి మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యార్థులకు చదువుతోపాటు సాహిత్య విద్య మరియు ఆధ్యాత్మిక విద్యను జోడించి నైతిక విలువలను పెంపొందించే దిశగా విద్యాబోధన ఉండాలన్నారు .అదేవిధంగా ఎక్కడ లేని విధంగా ఇలాంటి గొప్ప వ్యక్తుల విగ్రహ ఆవిష్కరణ జరగడం భావితరాలకు ఆదర్శప్రాయంగా నిలుస్తుంది అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి వై. రాఘవరెడ్డి మాట్లాడుతూ సుమతీ శతక కర్త కవిరాజు బద్దెన విగ్రహాన్ని ఒక ప్రభుత్వ పాఠశాల లో నెలకొల్పడం విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా ఉంటుందని సమాజంలో మరింత మంది కవులు మరియు సాహితీవేత్త తయారు కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కడప జిల్లా కవులకు మరియు కళాకారులకు కాణాచి అని అన్నారు. అదేవిధంగా సమాజంలో ప్రజలు మరియు విద్యార్థులు సంగీతం సాహిత్యం ద్వారా నైతిక విలువలు పెంపొందించుకొని సమాజ పురోగతిలో ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలన్నారు. బద్దెన కళాపీఠం అధ్యక్షులు గంగసాని సాంబశివారెడ్డి మాట్లాడుతూ బద్దెన కళాపీఠం స్థాపించి 27 సంవత్సరాలుగా ఎన్నో కార్యక్రమాల ద్వారా ఈ సమాజానికి సంస్కృతి, సాంప్రదాయాలను కొనసాగించే కార్యక్రమాలను చేపట్టి బద్దెనకళాపీఠం బద్వేల్ పట్టణంలోని కాకుండా జిల్లా వ్యాప్తంగా ఆదర్శప్రాయంగా నిలవడంలో విశేష కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో యలమర్తి మధుసూధన డాక్టర్ మూలె రామమునిరెడ్డి, యోగివేమన యూనివర్సిటీ నెంబర్ కొండపల్లి చిన్న సుబ్బారావు, ఆర్యవైశ్య వర్ధక సంఘం అధ్యక్షులు కె.వి సుబ్బారావు, వైభవ్ ప్రసాద్, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.వి సుబ్బారెడ్డి మండల విద్యాశాఖ అధికారి ప్రమీలమ్మ, బద్దెన కళాపీఠం ప్రధాన కార్యదర్శి బలపనూరు శంభు ప్రసాద్ , ఉపాధ్యక్షులు సివి నాగేశ్వరావు, వాకా రామయ్య వీ రాఘవరెడ్డి జీవీ సుబ్బారెడ్డి కే ఓబులేసు, చింతంరెడ్డి రామచంద్రారెడ్డి, కత్తి బ్రహ్మయ్య, గడి పుల్లం రాజు ,బోవిళ్ల సుబ్బారెడ్డి బి మల్లికార్జున రావు చందన సుభాష్ తదితరులు పాల్గొన్నారు

## పాన్ ఇండియా ప్రచారం

కడప లీగల్, జనవరి 28, ప్రభాతవార్త:

యువతను పునరుద్దరించడం, జైళ్లలో ఉన్న బాల నేరస్థులను గుర్తించడం, న్యాయ సహాయం అందించడం కోసం పాన్ ఇండియా ప్రచారం–2024ను జిల్లా న్యాయసేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జీ ఎస్.బాబాఫకృద్దీన్ న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాన్ ఇండియా ప్రచారం–2024లో భాగంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులు, ప్యానల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లతో టీంలను ఏర్పాటు చేసి పురుషుల, మహిళల కేంద్ర కారాగారంలో అవగాహన కల్పించారు. జిల్లా వ్యాప్తంగా ఈ పాన్ ఇండియా ప్రచారం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పురుషుల కేంద్ర కారాగారం సూపరింటెండెంట్ ప్రకాష్, మహిళల కేంద్ర కారాగార సూపరింటెండెంట్ శ్రీమతి కృష్ణవేణి, జిల్లా సబ్ జైల్ అధికారి హుసేన్‌రెడ్డి, డిప్యూటీ సూపరింటెండెంట్ సాంబశివరావు, చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ శాంత, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ మనోహర్, బార్ అసోసియేషన్ సెక్రటరీ కెనడీ, ప్యానెల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు, ఖైదీలు పాల్గొన్నారు.

## మంచినీటి సమస్య పరిష్కారం

కలికిరి, జనవరి 28, ప్రభాతవార్త:



మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీలో ఆదివారం స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్ ఆధ్వర్యంలో మంచినీటి సమస్య పరిష్కారం అయ్యింది పంచాయతీలోని పాత హరిజనవాడలో పైపులైను మరమ్మతులతో మంచినీటి సమస్య తలెత్తింది. సమాచారం తెలుసుకున్న సర్పంచ్ వెంటనే స్పందించి పైపులైన్లు మరమ్మతులు చేసి మంచినీటి సమస్య పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గాయత్రి, సిబ్బంది పాల్గొన్నారు.

## పేష్‌మామ్, మౌజన్‌లకు వేతనాలు పెంచాలని చంద్రబాబుకు వినతి

పీలేరు, జనవరి 28 ప్రభాతవార్తః



తెదేపా అధికారంలోకి రాగానే పేష్ మామ్, మౌజన్‌లకు వేతనాలు పెంచాలని, తెదేపా ఏపీఎస్ఎన్‌డీసీ మాజీ డైరెక్టర్ ఇందాదుల్లా తెదేపా జాతీయఅధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుతో కలిసి వినతిపత్రం సమర్పించారు. పీలేరులో 27న జరిగిన రా.. కదలిరా.. బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన చంద్రబాబుకు ఆయన ఘనంగా సన్మానించారు. అనంతరం ముస్లీం మైనారిటీలు పలు సమస్యలను వివరించారు. ఈసందర్బం గా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏరాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో పేష్ మామ్, మౌజన్‌లకు వేతనాలు ఇచ్చిన ఘనత తెదేపాకే దక్కిందన్నారు. ముస్లీం మైనారిటీల అభివద్ది దష్టిలో ఉంచుకుని 2009లో చంద్రబాబుకు వినతిపత్రం సమర్పించానని ఇందాదుల్లా తెలిపారు. పేష్ మామ్‌లకు ఇస్తున్న 10వేలువేతనం 15వేలుగా, మౌజన్లకు ఇస్తున్న 5వేలు రూ.10వేలుకు పెంచాలని కోరారు.

## మామిడి పంట యాజమాన్యంపై రైతులకు అవగాహన

డీహెచ్‌ఓ రవిచంద్ర



పీలేరు, జనవరి 28 ప్రభాతవార్తః5

మండలంలోని రైతు సహకార సంఘం తలపుల నందు ఆదివారం సాయంత్రం మామిడి, వేరుసెనగ సాగుపై అవగాహన సదస్సు జరిగింది. ఈసమావేశానికి ముఖ్య అతిథులుగా డీహెచ్‌ఓ రవచంద్రం, హెచ్‌ఓ సుకుమార్, కోరమాండల్ కంపెనీ మేనేజరు రమణారెడ్డి, మురళి, బోజరాజు ప్రముఖ మామిడి శాస్త్రవేత్తలు మాట్లాడుతూ మామిడిలో సస్యరక్షణలో భాగంగా తీసుకోవాల్సిన చర్యలు, మామిడిలో పూత దశ నుంచి కాయలు కోత వరకు యాజమాన్య చర్యలు, మందులు పిచికారి, ఫ్రూట్సు కవర్సు, పండు ఈగ బుట్టల ప్రాధాన్యం, పొటాషియం నైట్రేట్ పిచికారి, ప్రకతి వ్యవసాయం తదితర అంశాలపై విస్తత స్థాయిలో రైతులతో ఉద్యానవన శాఖ, వ్యవసాయ శాఖవారు రైతులకు అవగాహన కల్పించారు. మామిడిలో వచ్చే వివిధ రకాల సమస్యలు వాటి నివారణ తెలుసుకుని ఈసంవత్సరం మామిడి లో నాణ్యతతో కూడిన మంచి దిగుబడులు సాధించాలని కోరారు. ఈసమావేశంలోకేవీకే బాలకష్ణ, మామిడి సైంటిస్టు కలికిరి కేవీకే వై.పీరుసాహెబ్, మామిడి రైతులు పాల్గొన్నారు.

## అవినీతి ఊబిలో వైసీపీ ప్రభుత్వం

– మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి



సంబేపల్లె, జనవరి 28, ప్రభాతవార్త:

రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అవినీతి ఊబిలో కూరుకుపోయిందని రాయచోటి నియోజకవర్గం తెదేపా ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. సంబేపల్లి మండలం గురిగింజకుంట పంచాయతీ దిన్నెపల్లెలో ఆదివారం 4 రోజుల క్రితం మరణించిన శెట్టిపల్లె కొండారెడ్డి కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం జనాకర్షణ పథకాలు చేపట్టి శాశ్వత పథకాలు గాలికి వదిలారని విమర్శించారు. నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తాయన్నారు. జగన్ ఒక్క ఛాన్స్ అంటూ రాష్ట్రాన్ని పాతాళానికి తీసుకెళ్లారన్నారు. అన్ని రకాలుగా ప్రజలు పెరిగిన ధరలతో ఆల్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో తెదేపా గెలుపు ఖాయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైఎస్ షర్మిల కాంగ్రెస్ కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలి

– డిసీసీ అధ్యక్షుడు షేక్. అల్లాబకష్



రాయచోటి, జనవరి 28, ప్రభాత వార్త :9

ఉమ్మడి కడప జిల్లాలో ఈనెల 29న కడప నగరంలోని జయరాజ్ గార్డెన్‌లో జరిగే పిసిసి ఛీఫ్ వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలని అన్నమయ్య జిల్లా డిసీసీ అధ్యక్షులు షేక్. అల్లాబకష్ తెలిపారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏపిసిసిగా వైఎస్ షర్మిల పదవీ బాధ్యతలు చేపట్టి తొలిసారిగా ఉమ్మడి కడప జిల్లాలో పార్టీ కార్యకర్తల మొదటి సమావేశానికి హాజరవుతున్న ఆమెకు అన్నమయ్య జిల్లా తరపున ఘనస్వాగతం పలకాలని ఆయన కోరారు. దివంగత నేత వైఎస్ఆర్ ఆశయాలను నెరవేర్చడానికి, ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి, రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధించడానికి ఏపి కాంగ్రెస్ పార్టీ పగ్గాలను చేపట్టడం మాకెంతో ఆనందంగా ఉందని ఆయన చెప్పారు. ఇక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందన్నారు.

## ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం

సిద్ధవటం,జనవరి 28,ప్రభాతవార్త



మండలంలోని బొగ్గిడివారిపల్లె పంచాయతీకి చెందిన నిర్మలగిరి కాలనీ నందు రోజు రోజుకు భూ కబ్జాల ప్రయత్నాలు జరుగుతునే ఉన్నాయి భూ కబ్జాలను కట్టడి చేయడంలో ఇటు రెవెన్యూ అధికారులు అటు పంచాయతీ అధికారులు విఫలమవుతున్నారు విషయంలోకి వస్తే పెద్దపల్లి రెవెన్యూ నిర్మలగిరి కాలనీ సర్వే నెంబర్ 870/3 నందు ప్రభుత్వ భూమిలో కొంత వరకు అన్యాక్రాంతం చేయడానికి భూకబ్జాదారులు జెసిబి యంత్రాలతో పునాదులను తీస్తున్నార నిర్మలగిరి కాలనీకి గతంలో కేటాయించిన లేఔట్ నిబంధనలకు అనుగుణంగా కాకుండా నిబంధనలకు విరుద్ధంగా ఉండడంతో అధికారుల తలలు పట్టుకుంటున్నారు స్థానికులు కాకుండా ఎక్కడి నుంచో వచ్చి నిర్మలగిరి కాలనీలో కబ్జాలు చేయడం ఎంతవరకు సమంజసమని కొందరైతే ఏకంగా నకిలీ ధృవపత్రాలతో కబ్జాలు చేస్తున్నారని?ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకొని భూకబ్జాను అడ్డుకట్ట వేయాలని స్థానికులు కోరుతున్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

– సీఐ గంగాధర్ బాబు

రామాపురం, జనవరి 28, ప్రభాతవార్త:



కర్నూలు–చిత్తూరు 40వ జాతీయ రహదారిలోని రామాపురం మండలం కొత్త రోడ్డు నారాయణపురం పోలీస్ చెక్‌పోస్టు వద్ద ఆదివారం సాయంత్రం వాహనాలను ఆకస్మికంగా తనిఖీ చేస్తూ ఎవరైనా వాహన డ్రైవర్లు మందు తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని లక్కిరెడ్డిపల్లి సీఐ గంగాధర్ బాబు, రామాపురం ఎస్సై బీఎల్ ప్రసాద్‌రెడ్డిలు అన్నారు. ఈ సందర్భంగా వాహనాల తనిఖీల్లో భాగంగా డ్రైవర్లు లైసెన్స్, వాహనాల పర్మిట్లు తనిఖీ చేశారు.కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్దేరు ప్రాజెక్టు పార్కుకు అగంతకుల నిప్పు

తంబళ్లపల్లె, జనవరి 28, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలం జింజరపెంట పంచాయతీ పరిధిలోని పెద్దేరు ప్రాజెక్టు పరిధిలోని పార్కుకు కొందరు గుర్తు తెలియని అగంతకులు నిప్పు పెట్టారు. గత రెండేళ్ల క్రితం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి ఆదేశాల మేరకు అడవిలా తయారైన పార్కును సుమారు 50 లక్షల రూపాయలు ఖరుయచతో ఉపాధి హామీ అధికార యంత్రాంగంతో పాటు కొందరు దాతలు, ప్రజా ప్రతినిధుల సహకారంతో అందమైన పార్కుగా తయారు చేయడం జరిగింది. నాటి నుంచి పెద్దేరు ప్రాజెక్టు రాష్ట్రంలోనే ఓ ప్రముఖ పర్యాటక కేంద్రంగా రూపుదిద్దుకుంది. పెద్దేరు ప్రాజెక్టు సందర్శనకు నిత్యం వందలాది మంది పర్యాటకులు వచ్చి అందమైన ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఆస్వాదించేవారు. ఇలాంటి పార్కుకు కొందరు అగంతకులు నిప్పు పెట్టడంతో పలు పచ్చటి పూల రకాల మొక్కలు, పరికరాలు కాలిపోయాయి. ఎంతో ఉన్నత ఆశయంతో ఎమ్మెల్యే ఉపాధి హామీ ఏపీడీ మధుబాబు స్థానిక సర్పంచ్ చెన్నరా యుడు, స్థానిక ప్రజల ఆశల సౌదం కాలిపోవడంపై ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు.

## గంగమ్మ ఆలయానికి భక్తుల రద్దీ

లక్కిరెడ్డిపల్లె, జనవరి 28, ప్రభాతవార్త:



పుణ్యక్షేత్రమైన అనంతపురం గంగమ్మ ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీతో కిటకిటలాడింది. అమ్మవారి దర్శనం కోసం జిల్లా నలుమూలల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. అర్చకులు అమ్మవారిని ప్రత్యేక పూలు, బంగారు ఆభరణాలతో అత్యంత సుందరంగా ముస్తాబు చేశారు. కోరిన కోర్కెలు తీరిన భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలతో పాటు జంతు బలులు ఇచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయంలో ఒక్క సారిగా భక్తుల రద్దీ పెరగడంతో అవసరమైన సౌకర్యాలు ఆలయ అధికారి రవీందర్ రాజు ఛైర్మన్ సామాను నరసింహారెడ్డిలు ప్రత్యేక ఏర్పాటు చేశారు. అనంతరం వచ్చిన భక్తులకు ఆలయ అర్చకులు ఆదిమూలం చిన్నప్పరెడ్డి శేఖర్, రామచంద్ర ప్రత్యేకంగా అమ్మవారి దర్శన భాగ్యం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## 20 కుటుంబాలు తెదేపాలో చేరిక

జమ్మలమడుగు, జనవరి 28, ప్రభాతవార్త:



జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డు భాగ్యనగర్ కాలనీకి చెందిన షేక్ హర్షద్ ఆధ్వర్యంలో 20 కుటుంబాలు తెదేపా తీర్థం పుచ్చుకున్నారు. ఈ మేరకు జమ్మలమడుగు తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి వారికి స్వాగతం పలికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. పార్టీలో చేరిన వారిలో షేక్ గైబుసావలీ, హర్షద్, సుబ్బు, అల్లా బకాష్, రమణ, తానిసావలీ, షేక్ మహబూబ్ బాషా, అరవింద్, శ్రీనివాసులురెడ్డి, కిశోర్, భాస్కర్, రుషి ప్రసాద్, అమీర్, నరసింహ, రాజశేఖర్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి మాట్లాడుతూ కష్టపడి పని చేసే వారికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని పాత కొత్త కలయికను కలుపుకొని నియోజకవర్గంలో అభివృద్ధి పథంలో నడిపిస్తామని నన్ను నమ్ముకొని వచ్చిన ప్రతి ఒక్క కార్యకర్తకు, నాయకునికి సేవ చేయడమే తమ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ శివనాథ్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, జమ్మలమడుగు మండల తెదేపా బాధ్యులు నాగేశ్వర్‌రెడ్డి, ప్రొద్దుటూరు మాజీ మున్సిపల్ వైస్‌ఛైర్మన్ జబీబుల్లా, ముర్రా బాల పుల్లార్‌రెడ్డి బ్రదర్స్, జంబాపురం బ్రదర్స్, కసిరెడ్డి బ్రదర్స్, నవనీశ్వర్‌రెడ్డి, జనసేన పార్టీ డా.నాగార్జున, తెదేపా, జనసేన నాయకులు,దేవగుడి అభిమానులు పాల్గొన్నారు.

## ఉరుసు మహోత్సవంలోపాల్గొన్న తెదేపా ఇన్‌ఛార్జి కిశోర్‌కుమార్‌రెడ్డి



కలికిరి, జనవరి 28, ప్రభాతవార్త:

మండలంలోని మహల్ పంచాయతీలో ఆదివారం మైసూరు గురువు గారు నిర్వహించిన హజరత్ ఖ్వాజా సయ్యద్ యూసుఫ్ అలలీ బాద్షా 175వ ఉరుసు ముబారక్ కార్యక్రమంలో పీలేరు నియోజకవర్గం తెదేపా ఇన్‌ఛార్జి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి, ఆయన సతీమణి నల్లారి తనూజారెడ్డిలు పాల్గొని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు వాసనూరి చంద్రశేఖర్, పీలేరు తెదేపా సీనియర్ నాయకులు బాబురెడ్డి, కలికిరి పంచాయతీ సర్పంచ్ ఆర్.ప్రతాప్‌కుమార్‌రెడ్డి తనయుడు ఆర్.యోగేశ్వర్‌రెడ్డి, కలికిరి మండలం టీడీపీ అధ్యక్షుడు నిజాముద్దీన్, పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## జగన్ పాలనలో మేడిపండు చందంలా సంక్షేమం

వేంపల్లె, జనవరి 28, ప్రభాతవార్త ః



జగన్ పాలనలో రాష్ట్రంలో సంక్షేమం మేడిపండు చందంగా మారిందని కాంగ్రెస్ రాష్ట్ర మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. ఆదివారం వేంపల్లెలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేసిన పథకాలకే పేర్లు మార్చి జగన్ ప్రచారం చేసుకుంటున్నాడన్నారు. జగన్ నామకరణం స్పెషలిస్టు అని తులసిరెడ్డి ఎద్దేవా చేశారు. పని కంటే ప్రచార ఖర్చు ఎక్కువైందన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవడం, నకిలీ కాంగ్రెస్(వైకాపా) ఓడిపోవడం ఖాయం అన్నారు.

**– షర్మిల సభకు ఘనంగా ఏర్పాట్లు ః**

కడప శివార్లలోని జయరాజ్ గార్డెన్స్‌లో సోమవారం ఉదయం కడప, అన్నమయ్య జిల్లాల కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశం జరగనుందని, ఇందుకు అన్ని ఏర్పాట్లు ఘనంగా పూర్తి చేసినట్లు తులసిరెడ్డి తెలిపారు. ఈ సమావేశానికి ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు.

## విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలన్నదే ఉపాధ్యాయుల ఆకాంక్ష

వేంపల్లె, జనవరి 28, ప్రభాతవార్త ః



ప్రతి విద్యార్థి ఉన్నతస్థాయికి ఎదగాలన్నదే ఉపాధ్యాయుల ఆకాంక్ష అని ఉపాధ్యాయులు బాలకొండయ్య, మధుసూధన్‌రెడ్డి, జరీనా, గౌస్‌లు పేర్కొన్నారు. వేంపల్లెలోని శ్రీ చైతన్య ఉన్నత పాఠశాలలో 2000-01 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమావేశం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసం చాలా అవసరం అని తెలిపారు. దీంతో భవిష్యత్తులో ముందుకు వెళ్లేందుకు దోహదపడతాయని తెలిపారు. అలాగే సేవాభావం కలిగి సమాజసేవలో భాగస్వామ్యం కావాలని కోరారు. అనంతరం పూర్వ విద్యార్థులను వారు కండువాలతో సత్కరించారు.కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బి.శ్రీనాథ్‌రెడ్డి, శివకేశవరెడ్డి, అమర్‌నాథరెడ్డి, ఖాదర్, దిలీప్‌కుమార్‌రెడ్డి, రామాంజనేయరెడ్డి, ప్రవీణ్‌కుమార్, నాగమల్లారెడ్డి, చంద్ర ఓబుళరెడ్డి, మహేశ్వరరెడ్డి, డక్కా రమేష్, ఇమామ్ హుసేన్, శివప్రసాద్, నాగిరెడ్డి, రవిశంకర్‌రెడ్డి, ఉత్తమారెడ్డి, బాలక్రిష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

ముద్దనూరు, జనవరి 28, ప్రభాతవార్త:



ఎర్రగుంట్ల–ముద్దనూరు ప్రధాన రహదారి యందు ఆదివారం ఉదయం ముద్దనూరు మండలం యామవరం గ్రామానికి చెందిన ఇమామ్ వలి వయస్సు 20 సంవత్సరాలు పని నిమిత్తం ఎర్రగుంట్లకు ఉదయం మోటార్ బైక్‌పై బయలుదేరుతుండగా ముద్దనూరు బస్టాండ్ నుంచి వేగంగా వస్తున్న బస్సు ఢీ కొనడంతో ప్రమాదం జరిగినట్లు స్థానికుతు తెలిపారు. గాయపడిన వ్యక్తిని 108ద్వారా ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని స్థానికులు తెలిపారు. మెరుగైన వైద్యం కోసం కడప రిమ్స్ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

## రామసేవకులను అభినందించిన విశ్వహిందూ పరిషత్

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 28, ప్రభాతవార్త:



విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ప్రొద్దుటూరులో ఆదివారం ఘనంగా రామసేవకుల అభినందన సభ నిర్వహించారు. జనవరి 22వతేది 2024 సోమవారం రామజన్మభూమి అయోధ్యలో బాలరాముని విగ్రహ ప్రతిష్ట సందర్భంగా దేవవ్యాప్తంగా అన్ని గ్రామాలలో ప్రతి ఇంటికి అక్షింతలు చేర్చే కార్యక్రమం జనవరి ఒకటో తారీకు నుంచి అయోధ్య తీర్థ క్షేత్ర ట్రస్ట్ నిర్వహించాలని తెలిపిన నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని విశ్వహిందూ పరిషత్ వివిధ క్షేత్రాలను కలుపుకొని అనేకమంది రామసేవకులతో ప్రతి వీధిలో అక్షింతలు పంచే కార్యక్రమం జయప్రదంగా జరిగిందని, ఇందులో పాల్గొన్నటువంటి గ్రామ సేవకులను అభినందిస్తూ శ్రీకృష్ణ గీతాశ్రమంలో కార్యక్రమాన్ని విశ్వహిందూ పరిషత్ నిర్వహించడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు చీతీరాల నాగార్జునరావు, విభాగ్ సంపర్కు ప్రముఖ మారెళ్ల మల్లికార్జునరావు, వివేకానంద సేవా సమితి అధ్యక్షులు డాక్టర్ లక్ష్మి నరసయ్య, కార్యదర్శి విజయ్‌కుమార్, నగర అధ్యక్షులు నాగమునిరెడ్డి, కాల్వ చలపతి, రామసేవకులు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో వైసిపి గెలుపు కొరకు కృషి చేస్తా

– వైసిపి జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి షేక్. పర్వీన్

రాయచోటి, జనవరి 28, ప్రభాత వార్త :



వైఎస్‌ఆర్‌సిపి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి మరోసారి రాష్ట్ర ప్రజలకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆవశ్యకతను వివరించి రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి విజయబాటలో నడిపించడమే తమ లక్ష్యమని అన్నమయ్య జిల్లా వైఎస్‌ఆర్‌సిపి మహిళా ప్రధాన కార్యదర్శి షేక్. పర్వీన్ అన్నారు. రాయచోటి పట్టణం మండీల సమీపంలో ఆదివారం ఆమె నివాసంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్, అన్నమయ్య జిల్లా వైసిపి విభాగం మైనార్టీ అధ్యక్షులు బేపారి మహ్మద్ ఖాన్‌లు ఘనంగా సన్మాంచి శుభాకాంక్షలు తెలియజేశారు. తనపై నమ్మకంతో ఇంత గొప్ప బాధ్యతను అప్పగించిన ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నమయ్య జిల్లా వైసిపి విభాగం మైనార్టీ అధ్యక్షులు బేపారి మహమ్మద్‌ఖాన్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. క్రమశిక్షణ, అంకితభావంతో పార్టీ కోసం కష్టపడే షేక్. పర్వీన్‌ను గుర్తించి పార్టీ పెద్దలు పదవి ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. వారితో పాటు బేపారి జబీవుల్లాఖాన్ పాల్గొన్నారు.

## 18 మంది కంటి రోగులకు ఆపరేషన్లు

రాయచోటి, జనవరి 28, ప్రభాత వార్త :



అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి మండల పరిధిలోని చెన్నముక్కపల్లి గ్రామంలోని లయన్స్ కంటి ఆసుపత్రిలో ఆదివారం జరిగిన కంటి వైద్య శిబిరంలో 18 మంది కంటి రోగులకు ఆపరేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాయచోటి నియోజకవర్గంతో పాటు అన్నమయ్య జిల్లా పరిధిలోని రాజంపేట, రైల్వేకోడూరు, ఎర్రవారిపాళెం, కెవిపల్లి, కలకడ, కలికిరి, పెద్దమండెం, గుర్రంకొండ, కదిరి, ఎన్‌పికుంట, వేంపల్లి, చక్రాయపేట తదితర ప్రాంతాల నుండి వచ్చిన 40 మంది కంటి రోగులకు పరీక్షలు చేసి వైద్యులు అందులో 18 మందికి కంటి ఆపరేషన్లు నిర్వహించారు. అలాగే గతంలో ఆపరేషన్ చేయించుకున్న 30 మంది రోగులకు ఉచితంగా కంటి అద్దాలు, మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ కంటి ఆసుపత్రి చైర్మన్ వైవి స్వరూపగుప్త, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లయన్ చెన్నూరు అన్వర్‌బాష, ఏపీఐఐసి డైరెక్టర్ రాయవరం శ్రీనివాసులురెడ్డి, కంటి వైద్యులు మహాలక్ష్మి, భార్గవి, ఆప్తాల్మిక్ అసిస్టెంట్ రాజగోపాల్‌రెడ్డి, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గణేష్‌ను పరామర్శించిన రాంప్రసాద్‌రెడ్డి

రాయచోటి, జనవరి 28, ప్రభాతవార్త :



అన్నమయ్య జిల్లా పీలేరులో శనివారం జరిగిన రా కదలి రా సమావేశంకు వెళ్లి తిరిగి వస్తుండగా మహల్ క్రాస్ వద్ద ప్రమాదవశాత్తు ద్విచక్రవాహన ప్రమాదంలో గాయపడి తిరుపతిలోని బర్డ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కొంగ గణేష్‌ను ఆదివారం రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పరామర్శించారు. నాణ్యమైన చికిత్స అందించాలని అక్కడి వైద్యులతో మాట్లాడారు.ఎంతైనా వైద్య ఖర్చులు భరిస్తానని వారి కుటుంబ సభ్యులకు రాంప్రసాద్‌రెడ్డి భరోసా ఇచ్చారు. ఏవైనా అవసరం వస్తే ఏ సమయంలోనైనా తనకు ఫోన్ చేయాలని చెప్పారు. గాయపడిన గణేష్ త్వరగా కోలుకొని ఇంటికి రావాలని ఆకాంక్షించారు.

## అంబేద్కర్ విగ్రహ భూమిపూజ వేడుకలలో పాల్గొన్న సుగవాసి ప్రసాద్‌బాబు

చిన్నమండెం, జనవరి 28(ప్రభాతవార్త):



మండలంలోని దిగువగొట్టివీడు గ్రామం మంచింటివారి పల్లెలో ఆదివారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి భూమి పూజ కార్యక్రమానికి మంచింటి ఆంజనేయులు, గ్రామ ప్రజలు ఆహ్వానం మేరకు టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు, రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్‌బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసాద్ బాబుకు ఘనస్వాగతం పలికి ఊరంతా వీధులలో మంగళహారతులతో స్వాగతం పలికారు. గజమాల వేసి శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ప్రసాద్‌బాబు మాట్లాడుతూ దిగువగొట్టివీడు గ్రామం అంటే మా కుటుంబానికి చాలా ఇష్టమైన గ్రామం మా నాన్న మాజీ ఎమ్మెల్యే సుగవాసి పాలకొండ్రాయుడు ఎప్పుడూ చెబుతుంటారు అటువంటి ఈ గ్రామంలో మంచింటివారిపల్లెలో భారత రాజ్యాంగ నిర్మాత డా.అంబేద్కర్ విగ్రహానికి భూమిపూజచేయడానికి నన్ను ఆహ్వానించి ఈ భూమిపూజ కార్యక్రమం జరిపించడం చాలా సంతోషమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ విశ్వనాథ, ఎంఆర్‌పీఎస్ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు మనోహర్, మాజీ ఎంపీటీసీ ప్రతాప్‌నాయుడు, హనుమంతునాయుడు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకటరమణ, కాంట్రాక్టర్ దేవగోపాల్‌నాయుడు, నాగేశ్వర, పెంచలయ్య, రెడ్డప్ప, వెంకటేష్, రవీంద్రనాయుడు, మల్లిఖార్జున, వెంకటరమణ, సురేంద్రనాయుడు, సుధాకర్, వాకా వాసు, మన్నేరు రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యతలో రాజీ లేదు

రాఘవరాజపురంలో సిసి రోడ్లను పరిశీలించిన ధ్వజారెడ్డి

రైల్వేకోడూరు రూరల్, జనవరి 28 ప్రభాతవార్త



రైల్వేకోడూరు మండలంలోని రాఘవరాజపురంలో ఇటీవల నిర్మించిన సిమెంట్ రోడ్లను వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి పరిశీలించారు. గ్రామీణ ప్రాంతాలను అనుసంధానం చేస్తూ ఈ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ముఖ్యంగా పంట పొలాల మధ్య రైతులను దృష్టిలో ఉంచుకుని పూర్తిస్థాయిలో రోడ్ల నిర్మాణాలను నిర్మించామని ఆయన తెలిపారు. ముఖ్యంగా నాణ్యతలో రాజీలేకుండా పూర్తిస్థాయిలో గ్రామస్థుల విజ్ఞప్తి మేరకు నిర్మాణాలు చేసినట్లు రామిరెడ్డి ధ్వజారెడ్డి తెలిపారు.కార్యక్రమంలో శ్రీనివాసులరెడ్డి, రాజారెడ్డి, శివారెడ్డితో పాటు రమణారెడ్డి, పలువురు సర్పం చ్‌లు పాల్గొన్నారు.

## నాయకులు అభిప్రాయంను అధిష్టాం దృష్టికి తీసుకెళ్తుతాం

రాజుపాళెం,జనవరి28,ప్రభాతవార్త.



మండల పరిధిలోని టంగుటూరు గ్రామంలో ఆదివారం పార్టీ నాయకులతో విభేదించిన వైయస్ ఆర్ కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలతో జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు వైసిపి నాయకులు కొనిరెడ్డి శివచంద్రారెడ్డి సమావేశం నిర్వహించి వారికి జరిగి అన్యాయంను ఎంపి అవినాషరెడ్డి దృష్టికి తీసుకెళ్తామన్నారు. గ్రామంలో శివచంద్రారెడ్డికి ఘనస్వాఘతం లభించినది.ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ జగనన్న నాయకత్వంలో పార్టీకోసం కృషిచేసిన వైసిపి నాయకులు, కార్యకర్తలు నియోజకవర్గంలో ప్రతి చోట అన్యాయానికి గురైనవారు చాలామంది ఉన్నారని స్థానిక నియోజకవర్గ ం నాయకులు పనితీరును తప్పుబడుతూ రాబోవు ఎన్నికలలో ప్రొద్దుటూరులో మంచి నాయకుడిని నియమించితే అధికమెజార్టి వస్తుందని జగనన్నకోసం ఆయన నాయకత్వం, పార్టీఅధికారంకోసం పాటుపడే వారు చాలామంది ఉన్నారని తెలిపారు.ఇక్కడి నాయకత్వ విభేదం ఉన్నవారందరని కలుపుకొని పార్టీకోసంమే పనిచేస్తామని తెలిపారు.ఇక్కడి పరిస్థితులను అధిష్టానం దృష్టికి తీసుకెళ్తామన్నారు.ఈకార్యక్రమంలో ఇర్ఫాన్‌బాష,పొట్టు లక్ష్మీరెడ్డి, మురళీధర్‌రెడ్డి,వెల్లాలభాస్కర్,మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పల్లె గడపే కాదు.. ప్రజల కోసం తన గడపలో ఎమ్మెల్యే బిజీ

తంబళ్లపల్లె, జనవరి 28, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె నియోజకవర్గంలో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి గడప గడపకు ఎమ్మెల్యే కార్యక్రమంలో నిత్యం ప్రజల్లోనే గడుపుతున్నాడు. గత నాలుగున్నర సంవత్సరాలుగా నియోజకవర్గంలోని ఆరు మండలాలలో పల్లె బాట కార్యక్రమంతో పాటు గడప గడపకు ఎమ్మెల్యే కార్యక్రమంలో నిత్యం పాల్గొంటూ ప్రతి గడపను సందర్శించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను అక్కడికక్కడే అధికారుల ద్వారా పరిష్కారానికి కృషి చేయడం ఆనవాయితీ. గత వారం రోజులుగా నియోజకవర్గంలోని మండలాల్లో గడప గడపకు కార్యక్రమాన్ని ముమ్మరం చేయడంతో పాటు రాత్రి పొద్దుపోయే వరకు పలువురు కార్యకర్తలు సమస్యల పరిష్కారానికి వారి స్వగృహాలకు వెళ్లి పరిష్కరించి తంబళ్లపల్లెలోని తన స్వగృహానికి చేరుకునేవాడు. అయితే ఇంటి వద్ద కూడా నియోజకవర్గంలోని పలువురుఉ తమ సమస్యల పరిష్కారం కోసం వేచి ఉన్న వారిని ఆప్యాయంగా పలకరించి వారి సమస్యలను పరిష్కరించి పంపడంలో బిజీ బిజీగా గడుపుతున్నారు. ఎమ్మెల్యే ఎక్కడ ఉన్నా సమస్యలు తీసుకెళ్తే పరిష్కారమవుతాయని స్థానిక ప్రజలు గట్టి నమ్మకంతో ఏకంగా ఇంటిని ఆశ్రయించడం విశేషం.

## ఇంటర్ పరీక్షల ఫీజు గడువు పొడిగింపు

కడప ఎడ్యుకేషన్, జనవరి 28, ప్రభాతవార్త:

ఏపీ ఇంటర్ విద్యా మండలి విద్యార్థులకు ఐపీఈ మార్చి 2024 పరీక్ష రుసుం (తత్కాల్ స్కీం) చెల్లింపు కోసం ఆలస్య రుసుముతో గడువు తేదీలు ప్రకటించారు. అభ్యర్థులు చెల్లించాల్సి న పరీక్ష ఫీజు చెల్లింపు తేదీ ఆలస్య రుసుం రూ.3వేలు మొదటి మరియు రెండవ ఇంటర్మీడియట్ సాధారణ పరీక్ష రుసుం ఈనెల 29 సాయంత్రం 5 గంటల వరకు ఐపీఈ మార్చి పరీక్ష రుసుం చెల్లించడానికి చివరి అవకాశం. కావునా అభ్యర్థులు ఇచ్చిన ఈ చివరి అవకాశాన్ని ఉపయోగించుకోవాలని నిబంధనలు ప్రకారం అవసరమైన రుసుమును తాము చదివిన జూనియర్ కళాశాలలో చెల్లించి మార్చి 2024లో జరిగే పరీక్షలకు హాజరుకావాలని శ్రీనివాసులురెడ్డి, డీవీఈవో మరియు ఇన్‌ఛార్జి ఆర్ఐఓ తెలిపారు.

## గండిమడుగును గొప్ప ఆధ్యాత్మిక క్షేత్రంగా అభివృద్ధి చేస్తాం

– ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

గాలివీడు, జనవరి 28(ప్రభాతవార్త):



గండిమడుగు ఉమామహేశ్వరస్వామి ఆలయాన్ని గొప్ప ఆధ్యాత్మిక క్షేత్రంగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని గండిమడుగు ఉమామహేశ్వరస్వామి ఆలయం వరకు రూ.27.50 లక్షల నిధులతో నిర్మించిన సీసీ రోడ్డును ఆయన ప్రారంభించారు. అనంతరం ఉమామహేశ్వర ఆలయం పాలేటి గంగమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర స్థలమైన గండిమడుగు ను ఆధ్యాత్మికంగా పర్యాటకంగానూ అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. అనంతరం వైఎస్‌ఆర్ వెలిగల్లు ప్రాజెక్టును ఆయన సందర్శించి ప్రాజెక్టులోని నీటి నిల్వలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు వేదమూర్తిరెడ్డి, వైస్ ఎంపీపీ యదుభూషణ్‌రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు, మాజీ మార్కెట్ కమిటీ వైస్‌ఛైర్మన్ నాగభూషణ్‌రెడ్డి, వైస్ ఎంపీపీ 2 గాలి శ్రీనివాసులు, మైనార్టీ నాయకులు ఎస్కే నిజాముద్దీన్, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి పరశురామ్, వైకాపా నాయకులు వేణుగోపాల్, బ్రహ్మానందరెడ్డి, విశ్వనాథరెడ్డి, సుబ్బారెడ్డి, మధుసూధన్‌రెడ్డి, నరసారెడ్డి, టెంపుల చైర్మన్ ప్రసాద్, మనోహర్‌రెడ్డి, నాగభూషణనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సచివాలయాలను, ఆర్‌బికేలను ప్రారంభించిన ఎమ్మెల్యే

బ్రహ్మంగారిమఠం, జనవరి28(ప్రభాతవార్త ):



మండలంలో నూతనంగా నిర్మించిన మల్లెపలె సచివాలయాన్ని ముదమాలలోని రైతు భరోసా కేంద్రం, మలుగుడుపాడులోని ఆర్‌వో ప్లాంటును నాగిశెట్టిపలెలో సచివాలయ భవనాన్ని, రేకలకుంటలో సచివాలయం భవననాన్ని శాసనసభ్యులు శెట్టిపల్లె రఘురామిరెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఏ ఒక్కరూ మండల కార్యాలయాలకు వెల్లకుండా అన్ని పనులను సచివాలయంలో చేసుకునేందుకు సచివాలయ వ్యవస్థను తెచ్చినటువంటి మన ముఖ్యమంత్రేనని రాబోయే సార్వత్రిక ఎన్నికలలో వైసీపీ పార్టీనీ గెలిపించుకుని మరళా సీఎం గా జగన్‌ను చేసే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. తర్వాత రేకలకుంట సచివాలయం 1 పరిధిలో ని గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే రేకలకుంట గ్రామంలో మాజీ సర్పంచ్ వెంకటయ్య ఆధ్వర్యంలో దాదాపు 30 కుటుంబాల వరకు ఎమ్మెల్యే సమక్షంలో కండువా కప్పుకుని పార్టీలో చేరారు.కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహాదారుడు ఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డి, జడ్పీటీసీ రామగోవిందరెడ్డి,ఎంపీపీ వీరనారాయణరెడ్డి, సర్పంచ్‌లు చిలమల లక్ష్మీదేవి, రాయపాటి లక్ష్మీదేవి, సింగిల్ విండో ఛైర్మన్ సుబ్బారెడ్డి, ఎంపీటీసీ మనోహరాచారి,వైసీపీ మండలాధ్యక్షులు మేకలరత్నకుమార్ యాదవ్, మైదుకూరు మార్కెట్‌యార్డుడైరెక్టర్ శంకర్‌రెడ్డి,ప్రజాప్రతినిధులు, అదికారులుపాల్గొన్నారు.

## 250 కుటుంబాలు టీడీపీలో చేరిక



బద్వేలు, జనవరి28(ప్రభాతవార్త ):

బద్వేలు పట్టణంలోని పలు కాలనీల నుంచి 250 కుటుంబాలు మాజీ జడ్పీటీసీ ఎద్దుల ప్రసాద్ ఆధ్వర్యంలో టీడీపీ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, యువనేత రితేష్‌కుమార్‌రెడ్డి, అభ్యర్థి బోజ్జారోశన్నల సమక్షంలో ఆదివారం చేరాయి. ఈ సందర్భంగా చేరిన పలు కుటుంబాల వారు మాట్లాడుతూ వైసీపీ హయాంలో అభివృద్ధి శూన్యమని, జగన్ మోహన్‌రెడ్డి బటన్ నొక్కడమే అభివృద్ధి అని అపోహ పడుతున్నారన్నారు. వైసీపీ విధానాలతో విసుగెత్తి తాము టీడీపీలో చేరామని, అలాగే టీడీపీ మేనిఫెస్టో తమ భవిష్యత్తుకు పునాది వేస్తుందనే నమ్మకంతో చేరినట్లు వారు తెలిపారు. టీడీపీలో చేరిన వారిలో సుందరయ్య కాలనీ, మంగళకాలనీ, శివానగర్‌లకు చెందిన మునెల్లి సుధాకర్, ఎదుర్ల ప్రతాప్, షేక్ నాయబ్ రసూల్, బద్వేలు శివ, బాలయ్య, ఖాజావల్లి, శౌరి, సిద్ధవటం రవి, ప్రొద్దుటూరు బాష, సుబ్బరాయుడు, ఎస్‌కే. మస్తాన్, కొల్ల శ్రీను, గోపిలతో పాటు పలువురు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వెంగళరెడ్డి, బిగ్‌బాస్, జహంగీర్‌బాష, టీవీఎస్.రవి, కౌన్సిలర్ హసన్, మిత్తికాయల రమణ,తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మరణించిన టిడిపి కార్యకర్త రామాంజులు కుటుంబానికి జగన్‌రాజు పరామర్శ

లక్ష సాయమందించిన చమర్తి, గడికోట

రాజంపేట అర్బన్, జనవరి 28 ప్రభాతవార్త :



పీలేరులో జరిగిన రా.. కదలిరా సభకు వచ్చి తిరుగు ప్రయాణంలో రోడ్డు ప్రమాదంలో మరణించిన రామాంజులు కుటుంబాన్ని అన్నమయ్యజిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్‌రాజు పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్‌రెడ్డితో కలిసి రామాంజులు మృతదేహం వద్ద నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళతామన్నారు. తక్షణ సహాయం కింద జగన్‌మోహన్‌రాజు ద్వారకనాథ్‌రెడ్డిని కలిసి లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు.

## 5 లక్షలతో వీధిలో సిమెంట్ రోడ్డు

ఉపసర్పంచ్ తోట శివసాయి

రైల్వేకోడూరు రూరల్, జనవరి 28 ప్రభాతవార్త



రైల్వేకోడూరు పట్టణంలోని సౌజన్య ఆసుపత్రి సమీపంలో ఉన్న వీధిలో 5 లక్షలతో సిమెంట్ రోడ్డును ఆదివారం ఉపసర్పంచ్ తోట శివసాయి, వార్డుమెంబర్ కరిముల్లా, రవూఫ్‌లు ఆధ్వర్యంలో నిర్మాణాలను చేపట్టారు. ఎంతోకాలంగా ఈ ప్రాంతం నందు సిమెంటురోడ్లు లేక ఇబ్బందులు పడుతున్న సందర్భంలో ప్రజల కోరిక మేకరకు ఉపసర్పంచ్ తోట శివసాయి చొరవ తీసుకుని పట్టణంలో అన్నిచోట్ల మట్టిరోడ్లు లేకుండా సిమెంట్ రోడ్లను వేస్తున్నామని ఆయన అన్నారు. ఎంపి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ఆదేశాల మేరకు పట్టణంలోని వీధుల్లో సిమెంట్‌రోడ్డును చేపట్టినట్లు ఉపసర్పంచ్ సాయి తెలిపారు. అనంతరం ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్న సిమెంటు రోడ్డు కోసం వీధిలోని ప్రజలు తోట శివసాయిని ఘనంగా అభినందించారు.